కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ ఆదివారం 16 ఫిబ్రవరి 2025
సంపుటి: 14, సంచిక: 318 పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం




2

## ఉప్పల్ స్టేడియంలో నాగచైతన్య



**ఉప్పల్ ఫిబ్రవరి 15(నిఘా న్యూస్)** ఉప్పల్ స్టేడియంలో శనివారం సాయంత్రం తండేల్ మూవీ టీమ్ సందడి చేసింది. సాయంత్రం 6.30 గంటలకు తెలుగు వారియర్స్ వర్సెస్ చెన్నై రైనోస్ జట్ల మధ్య మ్యాచ్ ప్రారంభమైంది. తెలుగు

2

# కోర్టులు చేసే పనిని... కేటీఆరే చేస్తున్నారు

## ప్రధాని మోడీని నేను తిట్టలేదు



జన గణనతో పాటు కేంద్రం కుల గణన చేపట్టాలి

- మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను
- బీసీ కుల గణన పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదు
- కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ రోల్ మోడల్
- ఫిరాయింపులపై కోర్టు ఆదేశాల మేరకు నడుచుకుంటాం
- కులగణన రిజర్వేషన్లపై రాహుల్ గాంధీతో చర్చలు
- మంత్రివర్గ విస్తరణ పై చర్చించ లేదని వెల్లడి

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 15(నిఘా న్యూస్)** తెలంగాణలో కులగణన దేశానికి రోడ్ మ్యాప్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా సుమారు గంటసేపు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమైన రేవంత్‌రెడ్డి, తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణ అంశాలు ప్రధానంగా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది. భేటీ అనంతరం సీఎం మీడియాతో మాట్లాడారు. కులగణన ద్వారా ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తున్నాం అని అన్నారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో తెలంగాణ ఒక రోల్ మోడల్. రాహుల్ గాంధీ చెప్పింది నేను ఖచ్చితంగా చేస్తా. రాష్ట్రంలో కులగణన సమగ్రంగా నిర్వహించాం. ఇందులో వెల్లడైన వివరాల ఆధారంగా భవిష్యత్తులో కమిషన్ గాని కమిటీ గాని వేసి ప్రజలకు ఏ విధంగా సంక్షేమ ఫలాలు చేరువ చేయాలనే దానిపై కసరత్తు చేస్తాం అని వివరించారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై

..మిగతా 2లో



## అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

- సేంద్రియ వ్యవసాయానికి పెద్ద ఎత్తున ప్రోత్సాహం
- రసాయన ఎరువుల వాడకంతో క్యాన్సర్ ముప్పు
- చెత్తతో సేంద్రియ ఎరువుల తయారీకి ఏర్పాట్లు
- నెల్లూరు పర్యటనలో సీఎం చంద్రబాబు

**నెల్లూరు ఫిబ్రవరి 15(నిఘా న్యూస్):** అప్పులు చేస్తేనే సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి వచ్చిందని సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నెల్లూరు జిల్లా కందుకూరులో మాట్లాడిన ఆయన రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. అప్పులు చేస్తేనే కానీ సంక్షేమ పథకాలు అమలు చేసే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకప్పుడు వ్యవసాయానికి పంజాబ్ ఎంతో ప్రసిద్ధి చెందింది. పురుగుమందులు విచ్చలవిడిగా వాడడం వల్ల అక్కడ ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన చెందారు. చాలా మంది క్యాన్సర్ బారిన పడుతున్నారు. రాబోయే రోజుల్లో క్యాన్సర్ విస్తృతం కానుంది. ఇప్పటి నుంచే ప్రజలు అప్రమత్తం కావాలని హెచ్చరించారు. ఎరువులు వేయకుండా పాత పద్ధతిలో వ్యవసాయం చేసే విధానాలను ప్రోత్సహిస్తున్నాను. మీ ఆరోగ్యం మీ చేతుల్లోనే ఉంది. ప్రకృతి సేద్యాన్ని మరింత ప్రోత్సహిస్తామని అన్నారు. చెత్త నుంచి సంపదను సృష్టించే కార్యక్రమాలను చేపడుతున్నాం. పేపర్లు, బాటిళ్లను రీసైక్లింగ్ చేసే విధానాలను తీసుకువస్తున్నాం. కందుకూర్‌లో 25 టన్నుల టన్నుల చెత్తను రీసైక్లింగ్ చేసే పక్రియను ప్రారంభించడం అభినందనీయం అన్నారు. గ్రామాలను

..మిగతా 2లో

## మరోసారి సమగ్ర కులగణన సర్వే

- కులగణన వివరాల నమోదు కోసం టోల్ ఫ్రీ నంబరు ఏర్పాటు
- స్వచ్ఛందంగా ముందుకొచ్చి వివరాలు ఇవ్వాలని విజ్ఞప్తి
- టోల్ ఫ్రీ నంబరుకు కాల్ చేస్తే అధికారులే మీ ఇంటికి వస్తారని వెల్లడి



2

## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ




### డిప్యూటి సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

**హైదరాబాద్ ఫిబ్రవరి 15(నిఘా న్యూస్):** ఫ్యూచర్ సిటీని నెట్‌జీరో సిటీగా నిర్మించాలనేది ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఐజీబీసీ ఆధ్వర్యంలో నోవాటెల్‌లో నిర్వహిస్తున్న గ్రీన్ తెలంగాణ సమ్మిట్‌ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తాం. ప్రభుత్వ అంకితభావం చాటిచెప్పడానికే ఐజీబీసీతో ఫ్యూచర్ సిటీపై ఎంఓయూ కుదుర్చుకున్నాం. రాష్టాభివృద్ధి, అన్ని వర్గాల భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకునే ప్రభుత్వ విధానపరమైన నిర్ణయాలు ఉంటాయి. పర్యావరణ పరిరక్షణ కోసం

..మిగతా 2లో



## తెలంగాణకు కేంద్రం... వేల కోట్ల నిధులు

- మిగులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పలుగా మార్చారు
- రహదారుల అభివృద్ధికి కేంద్రం వేల కోట్లు
- విలేకరుల సమావేశంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**నల్లగొండ ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు రాష్ట్రం మిగులు బడ్జెట్‌గా ఉందని, ఆ తరువాత అప్పులకుప్పలుగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. తెలంగాణకు కేంద్రం నిధులు కేటాయించడం లేదన్నది పూర్తిగా అవాస్తమన్నారు. తెలంగాణకు ఇచ్చిన నిధులపై బహిరంగ చర్చకు సిద్ధమా అని రేవంత్ ప్రభుత్వానికి కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణలో జాతీయ రహదారుల కోసం లక్షా 20 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశామని అన్నారు. రూ. 80 వేల కోట్ల పనులు నిర్మాణంలో ఉన్నాయని వివరించారు. కేంద్రం నుంచి రీజనల్ రింగ్ రోడ్, మెగా టెక్స్ టైల్ పార్క్, రైల్వే కోచ్ తెచ్చామని ఉద్ఘాటించారు. శనివారం నల్గొండలో కిషన్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పులి సరోత్తమ్ రెడ్డిని

..మిగతా 2లో

## ఏ లెక్కన 42 శాతం రిజర్వేషన్లు ఇస్తారు

- జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలి
- బిసి జనాభాపై తప్పుడు లెక్కలు సరికాదు
- గ్రామాల వారీగా సర్వే నివేదిక బయటపెట్టాలి
- జాగృతి రౌండ్ టేబుల్ సమావేశంలో కవిత డిమాండ్




**ఖమ్మం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బీసీలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం మాత్రమే రిజర్వేషన్లు కల్పిస్తామనడం దారుణమని, జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్

..మిగతా 2లో



## ఎమ్మెల్సీ కోడ్‌తో రేషన్ కార్డుల జారీలో ఆలస్యం

**హైదరాబాద్ ఫిబ్రవరి 15(నిఘా న్యూస్)** తెలంగాణలో కొత్త రేషన్ కార్డుల దరఖాస్తు పక్రియ కొనసాగుతోంది. నూతనంగా దరఖాస్తు చేసే చాన్స్ కూడా కల్పిస్తోంది. దీంతో మీ-సేవా కేంద్రాల దగ్గర భారీగా జనం బారులు తీరుతున్నారు. గత రెండ్రోజుల నుంచి మీ-సేవా సెంటర్ల దగ్గర భారీగా రద్దీ నెలకొంటోంది. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్నా

..మిగతా 2లో



## మార్చి 19న భూమి మీదకు సునీత విలియమ్స్

2



## లవ్ జిహాదీ అడ్డుకట్టకు చట్టం

ఏడుగురితో కమిటీ వేసిన మహా సర్కార్

2




## మరోసారి సమగ్ర కులగణన సర్వే

**హైదరాబాద్ ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** సమగ్ర కులగణనలో పాల్గొనని వారి వివరాలను అధికారులు నమోదు చేయనున్నారు. స్వచ్ఛందంగా ముందుకొచ్చిన వారి వివరాలను నమోదు చేసుకోనున్నారు. కులగణన కోసం 040-21111111 టోల్ ఫ్రీ నంబరు అందుబాటులో ఉంటుందని ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. టోల్ ఫ్రీ నంబరుకు ఫోన్ చేస్తే ఎన్యూమరేటర్లు ఇంటికి వచ్చి మరీ సంబంధిత వివరాలను నమోదు చేస్తారని వెల్లడించారు.

**అందుబాటులోనే ఎన్యూమరేటర్లు :**

గ్రామీణ ప్రాంతాలకు ఎంపీడీవో కార్యాలయాలు, పట్టణాలు, నగరాల్లో వార్డు, డివిజన్ కార్యాలయాల్లోని ప్రజాపాలన సేవా కేంద్రాలకు వెళ్లి సమగ్ర కుటుంబ వివరాలను నమోదు చేసుకోవచ్చని సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు. కార్యాలయాల్లో శిక్షణ పొందిన ఎన్యూమరేటర్లు అందుబాటులో ఉంటారన్నారు. కులగణన సర్వే వెబ్‌సైట్ https://seeepcsurvey.cgg.gov.in నుంచి అప్లికేషన్ ఫారం డౌన్‌లోడ్ చేసుకుని దానిని నింపి ప్రజాపాలన సేవా కేంద్రాల్లో అందజేయవచ్చని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 3 లక్షల 56 వేల 323 కుటుంబాల వివరాలు గతంలో జరిగిన కులగణనలో నమోదు కాలేదని ఈ సందర్భంగా సందీప్ కుమార్ సుల్తానియా తెలిపారు.

## ఉప్పల్ స్టేడియంలో నాగచైతన్య

**మొదటి పేజీ తరువాయి...**

వారియర్స్ సపోర్ట్‌గా ఉప్పల్ స్టేడియానికి అక్కినేని నాగచైతన్య వచ్చారు. ఆయన రాకతో స్టేడియంలోని ఫ్యాన్స్ కేరింతలు వేశారు. రాచకొండ సీపీ సుధీర్ బాబు, అధికారులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.



## నెట్‌జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ

**మొదటి పేజీ తరువాయి...**

ఇప్పటికే కొన్ని నిర్ణయాలు తీసుకున్నాం. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెంచేలా మినహాయింపునిచ్చాం. రాష్ట్ర ఆదాయం తగ్గుతుందని తెలిసినా ప్రజల ఆరోగ్యం దృష్ట్యా ఈవీ పాలసీ తీసుకొచ్చాం. హైదరాబాద్ నగర మౌలిక సదుపాయాలను మరింత పెంచేలా రూ.10 వేల కోట్లను కేటాయించాం. మూసీ సుందరీకరణ చేపట్టాం. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో స్థిరాస్తి రంగం ఆశించిన స్థాయిలో ఉంది. స్థిరాస్తి వ్యాపారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భట్టి అన్నారు.

## ఎమ్మెల్సీ కోడ్‌తో రేషన్ కార్డుల జారీలో ఆలస్యం

**మొదటి పేజీ తరువాయి...**

కార్డు రాకపోవడంతో వాళ్లలో చాలా మంది మీ-సేవలో తిరిగి దరఖాస్తు చేసుకుంటున్నారు. అయితే ఈ ప్రక్రియ కొంత ఆలస్యం కానుందని సమాచారం. ప్రస్తుతం తెలంగాణలోని పలు జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది. మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ స్థానానికి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక జరగనుంది. అటు మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంగనర్‌లో టీచర్ ఎమ్మెల్సీకి నగారా మోగింది. ఫిబ్రవరి 27వ తేదీన పోలింగ్ జరగనుంది. ఎన్నికల కారణంగా మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమల్లోకి వచ్చింది. దీంతో ఇది ముగిసేవరకు రాష్ట్రంలో కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిచిపోనుంది. గ్యాడ్యుయేట్, ఎమ్మెల్సీ ఎలక్షన్ ముగిశాకే నూతన రేషన్ కార్డుల జారీ పక్రియ మొదలవనుందని తెలుస్తోంది. అయితే కార్డుల కోసం దరఖాస్తు పక్రియ మాత్రం కొనసాగుతుందని ఇది నిరంతర పక్రియ అని, మీ-సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఎప్పటికప్పుడు దరఖాస్తులను పరిశీలించి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని అంటున్నారు.

## తెలంగాణకు కేంద్రం... వేల కోట్ల నిధులు

**మొదటి పేజీ తరువాయి...**



గెలిపించాలని కోరారు. మూడు ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల అకాంక్షల కోసం బీజేపీ పనిచేస్తుందని అన్నారు. రూ. 7వేల కోట్లతో రామగుండంలో యూరియా ఉత్పత్తి చేసే పరిశ్రమ ఏర్పాటుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భూమి పూజ చేశారని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. ఎరువులకు సబ్సిడీ ఇస్తూ రైతులను బీజేపీ ఆదుకుంటుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు కేంద్రం ఏం ఇచ్చిందని అడగడం ఫ్యాషన్‌గా మారిందని విమర్శించారు. 2014 మిగులు బడ్జెట్‌గా ఉన్న తెలంగాణను పూర్తిగా బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలే దివాలా తీయించామని ఆరోపించారు. 11 ఏళ్లలో రూ.10 లక్షల కోట్లు రెండు పార్టీలు కలిసి అప్పులు చేశాయని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థిక సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని మండిపడ్డారు. అద్భుతమైన తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని కిషన్‌రెడ్డి విమర్శించారు.

# కోర్టులు చేసే పనిని... కేటీఆరే చేస్తున్నారు



**మొదటి పేజీ తరువాయి...**

కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటాం అన్నారు. ప్రధాని మోదీని వ్యక్తిగతంగా తాను తిట్టలేదు. మోదీ పుట్టుకతో బీసీ కాదని మాత్రమే చెప్పాను. పుట్టుకతో బీసీ కాదు కాబట్టే బీసీల పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని అన్నాను. నా వ్యాఖ్యలను కిషన్‌రెడ్డి, బండి సంజయ్ వక్రీకరించారు. మోదీకి చిత్తశుద్ధి ఉంటే జనగణనలో కులగణన కూడా చేయాలి. మంత్రివర్గ విస్తరణపై రాహుల్ గాంధీతో చర్చించలేదు. బడ్జెట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు తెస్తాం అని రేవంత్‌రెడ్డి అన్నారు.అయితే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ కావడంతో కేబినెట్ విస్తరణ కోసమేనని ఊహాగానాలు వినిపించాయి. మంత్రి పదవులు ఆశిస్తోన్న ఆశావహులు సైతం అప్రమత్తమయ్యారు. ఈ క్రమంలోనే కేబినెట్ విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. తెలంగాణలో చేసిన కుల గణన గురించి రాహుల్ గాంధీకి వివరించానని మాత్రమే తెలిపారు. కేవలం కుల గణన, ఎస్సీ వర్గీకరణపై మాత్రమే రాహుల్ గాంధీతో చర్చించానని, కేబినెట్ విస్తరణ, పీసీసీ కార్యకర్గ కూర్పుపై ఎలాంటి చర్చ జరగలేదని స్పష్టత ఇచ్చారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ క్యార్గవర్గంపై చర్చించేందుకే ఈ భేటీ అన్న ఊహాగానాలు రేవంత్ రెడ్డి కొట్టి పారేశారు. కేబినెట్ విస్తరణ అంశం హై కమాండ్ చూసుకుంటుందని స్పష్టం చేశారు. పార్టీ ఫిరాయింపుల అంశంపైన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై కోర్టు ఉత్తర్వుల ప్రకారం నడుచుకుంటామని స్పష్టం చేశారు. కోర్టులు చేసే పనిని కేటీఆర్ చేయాలనుకుంటున్నారని ,ఉప ఎన్నికలు వస్తాయో రావో కేటీఆరే చెప్పేస్తున్నారని మండిపడ్డారు. గతంలో సబితా ఇంద్రారెడ్డి ఏ బీ ఫామ్ మీద గెలిచారు. ఎవరి మంత్రి వర్గంలో పనిచేశారు. తలసాని శ్రీనివాస్ 2014లో గెలిచింది ఏ బీ ఫామ్ మీద, మంత్రిగా పనిచేసింది ఎవరి ప్రభుత్వంలో అని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. కులగణన, ఎస్సీ వర్గీకరణలో కమిషన్లు ఇచ్చే నివేదికలు చట్టబద్ధం చేస్తామని చెప్పారు. వీటిలో ఎక్కడా రాజకీయ జోక్యం ఉండదన్నారు. రాజకీయ జోక్యం ఉండకూడదు అనే ఉద్దేశ్యంతోనే కమిషన్ ఏర్పాటు చేస్తున్నామని క్లారిటీ ఇచ్చారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంట్‌కు పంపుతామని పేర్కొన్నారు.

## మార్చి 19న... భూమి మీదకు సునీత విలియమ్స్

**న్యూయార్క్ ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్)** అనుకోని పరిస్థితుల్లో అంతరిక్ష కేంద్రంలో ఉండిపోవాల్సి వచ్చిన ఇద్దరు నాసా వ్యోమగాములు సునీతా విలియమ్స్, బుచ్ విల్మోర్ భూమ్మీదకు చేరుకున్నాక ప్రత్యేక పరిస్థితుల్లో ఉండాల్సి ఉంటుంది. వారి దేహం సాధారణ స్థితికి రావడానికి కొంత సమయం పడుతుందని నాసా నిపుణులు తెలిపారు. ఇప్పటికే వారి తిరుగు ప్రయాణం దాదాపు ఖరారైంది. ఎనిమిది నెలల ఎదురుచూపుల తర్వాత.. మార్చి 19న వారు భూమి మీదకు బయల్దేరనున్నారు. జీరో గ్రావిటీ నుంచి గురుత్వాకర్షణ కలిగిన భూ వాతావరణంలోకి రానున్న వారికి సమస్యలు తప్పవని అంటున్నారు. వారి దేహం మొత్తం చిక్కి శల్యమైనట్లుగా మారింది. వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు చేయాల్సి ఉంటుంది. ఇదేగాకుండా అంతరిక్షంలో ఎక్కువ కాలం ఉండటం కూడా వారి ఆరోగ్య పరిస్థితిపై ప్రభావం చూపుతుంది. ఒక వ్యోమగామి అంతరిక్షంలోకి ప్రవేశించిన వెంటనే శరీరం స్పేస్ ఎనీమియాకు గురవడం మొదలవు తుందని నాసా నివేదిక చెబుతోంది. ఎర్రరక్తకణాలను నాశనం చేయడం ద్వారా మైక్రోగ్రావిటీ పరిస్థితుల్లో శరీరం ఆక్సిజన్ అవసరాలను తగ్గించుకుంటుంది. శరీరంలో సమతుల్యతను కాపాడే క్రమంలో వాటి సంఖ్య తగ్గిపోతూ ఉంటుంది. దాంతో అలసట, నిస్సత్తువ, శారీరక, మానసిక పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపించొచ్చు. అలాగే గుండె పనితీరు దెబ్బతినే అవకాశమూ ఉంది. ఎముకల సాంద్రత తగ్గిపోతుంది.అందుకే వారు తిరిగి వచ్చాక పెన్సిల్ లేపినా వర్కౌట్ చేసినట్టే ఉంటుంది. ఈవిషయాన్ని విల్మోర్ మీడియాకు వెల్లడిరచారు. 'గ్రావిటీలో చాలా ఇబ్బందిగా అనిపిస్తుంది. భూమిపై పరిస్థితులకు సర్దుకుపోయే క్రమంలో అసౌకర్యంగా ఉంటుంది. శరీరమంతా భారమైన భావన కలుగుతుంది. పెన్సిల్ ఎత్తినా వర్కౌట్‌తో సమానమవుతుందని విల్మోర్ వెల్లడిరచారు. స్పేస్‌లో తెలియాడుతూ ఉండే వ్యోమగాములు భూమి మీదకు వచ్చిన 24 గంటల్లో ఆ ప్రత్యేక అనుభూతికి దూరమవుతూ ఉంటారు. బోయింగ్ క్రూ ఫ్లైట్ టెస్ట్‌లో భాగంగా నాసా గత జూన్‌లో ఈ ప్రయోగాత్మక పరీక్ష చేపట్టింది. అయితే వారంలోగా వ్యోమగాములు భూమి పైకి తిరిగి రావాల్సిఉంది. కానీ, ప్రయోగాత్మకంగా చేపట్టిన ఈ యాత్రలో సాంకేతిక




సమస్యలు తలెత్తాయి. వాహక నౌక థ్రస్టర్లలో లోపాలు తలెత్తటంతో పాటు హీలియం లీకేజీ సమస్యగా పరిణమించింది. దీంతో అందులో ప్రయాణించడం సురక్షితం కాదని నాసా తేల్చింది. దాంతో ఎనిమిది నెలలుగా వారు అంతరిక్ష కేంద్రంలోనే ఉండిపోయారు. స్పేస్‌ఎక్స్‌కు చెందిన డ్రాగన్ వ్యోమనౌకలో వారు తిరిగి భూమి మీదకు బయల్దేరనున్నారు. వారు చేరుకున్న తరవాత పరిస్థితులు అధ్యయనం చేస్తారు.

## అప్పులు చేస్తే తప్ప సంక్షేమ పథకాలు సాగేలా లేవు

**మొదటి పేజీ తరువాయి...**

పరిశుభ్రంగా ఉంచే బాధ్యతను సర్పంచులు తీసుకోవాలి. కంపోస్ట్ తయారు చేసేందుకు షెడ్లు కూడా నిర్మించాం. గ్రామాల్లో చెత్త పేరుకోకుండా సర్పంచులు చూసుకోవాలి. ఏ సర్పంచ్ బాగా చేస్తే వారిని ప్రోత్సహిస్తాం అని బాబు అన్నారు. మున్సిపాలిటీలలో మునిసిపల్ ఛైర్మన్‌లపై ఆ బాధ్యత ఉంటుంది. అందరికీ ర్యాంకులు ఇస్తాం. రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ చేసే వరకూ కార్యక్రమాలను కొనసాగిస్తాం. 30 ఏళ్ల ముందు నేను డ్రిప్ ఇరిగేషన్ పెడితే అందరూ ఎగతాళి చేశారు. ఇప్పుడు అది సర్వసాధారణమైంది.. గతంలో ఐ.టీ. గురించి మాట్లాడారు. ఇప్పుడు ఏ.ఐ. గురించి మాట్లాడుతున్నా.. గతంలో ఉద్యోగాలు చేయమని చెప్పా. ఇప్పుడు ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని కోరుతున్నాను అన్నారు. ప్రజల ఆహారపు అలవాట్లు మారాయి. గతంలో అందరూ రాగిసంగటి తినేవారు. ఎన్టీఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రూపాయల కిలో బియ్యం తీసుకువచ్చారు. ఇప్పుడు తృణ ధాన్యాలపై ప్రజల ఆసక్తిని చెబుతున్నారు. రైతులలో కూడా మార్పు రావాలి. ప్రజల అవసరాలకు అనువైన పంటలను పండిరచాలని సూచించారు. ప్రధాన మంత్రి సూర్య ఘర్ పథకం కింద ఇంటి వద్ద విద్యుత్ ఉత్పత్తి చేసుకోవచ్చు. పేదరికం లేని సమాజాన్ని సాధించేందుకు అండగా ఉంటా. పి 4 విధానాన్ని తీసుకువస్తున్నాం. స్కిల్ డెవలప్మెంట్ పై ప్రత్యేక శ్రద్ధ పెడతాం అన్నారు చంద్రబాబు. పొదుపు సంఘాలు పెట్టినప్పుడు కొందరు ఎగతాళి చేశారు. ఆరోజు వేసిన విత్తనం ఈరోజు ఎంత ఎదిగిందో అందరూ చూస్తున్నారు. గ్రామాల్లో డ్కెరీ పరిశ్రమకు ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రస్తుతం జనాభా పెరగాల్సిన అవసరం



ఉంది. దీనిని బాధ్యతగా తీసుకోవాలి. కొన్ని దేశాల్లో మనుషుల సంఖ్య గణనీయంగా తగ్గిపోతోంది. వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఈ ప్రాంతానికి నీటి సమస్య ఉండేది కాదు, నదుల అనుసంధానాన్ని కూడా చేస్తాం విద్యుత్ చార్జీలు తగ్గించేందుకు సోలార్ ,విండ్ ఎనర్జీని తీసుకువస్తున్నాం. ప్రపంచంలోనే ఉత్తమ విధానాలను తీసుకువచ్చి అమలు చేస్తాం. కందుకూరి ప్రాంతంలో 18వందల ఎకరాలను గర్భకండ్రిగ కింద పెట్టారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అమృత్ పథకం కింద ఇచ్చిన నిధులను గత ప్రభుత్వం ఖర్చు పెట్టకుండా కాలయాపన చేసింది. స్వచ్ఛభారత్ కింద ఇచ్చిన నిధులను కూడా పూర్తిగా ఖర్చుపెట్టలేదన్నారు.

## ఏ లెక్కన 42 శాతం రిజర్వేషన్లు ఇస్తారు

**మొదటి పేజీ తరువాయి...**

చేశారు. శనివారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ సంఘాలతో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన తప్పుడు లెక్కల ప్రకారం చూసినా రాష్ట్రంలో బీసీలు 46 శాతం ఉన్నారని, రీ సర్వే చేయడంతో మరో 1.5 లేదా 2 శాతం బీసీల జనాభా పెరుగుతుందని తెలిపారు. అంటే మొత్తం బీసీల జనాభా దాదాపు 48 శాతం ఉంటుందని అంచనా వేశారు. 48 శాతం బీసీలు ఉంటే ఏ ప్రాతిపదికన 42 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని, కానీ ఈ మూడు రంగాలకు కలిపి ఒకే బిల్లు పెడితే న్యాయపరమైన చిక్కులు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ ఒక్క అంశంపై అయినా ఎవరైనా కోర్టుకు వెళ్తే మొత్తం బిల్లు చెల్లకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మూడు రంగాలకు సంబంధించి వేర్వేరు బిల్లులను పెట్టాలని డిమాండ్ చేశారు. ముస్లీంలు, బీసీలకు కలిపి మొత్తం 56 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని ప్రతిపాదించారు. రిజర్వేషన్ల విషయంలో హిందువులు, ముస్లీంలకు మధ్య బీజేపీ చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తోందని ధ్వజమెత్తారు. ముస్లీంల జనాభా ఎంత ఉంటే అంత రిజర్వేషన్లు కల్పించాలని, ముస్లీంల పేరు చెప్పి ఆయా వర్గాల మధ్య పంచాయతీ పెట్టవద్దని సూచించారు.గ్రామాల వారీగా ఏ కులంలో ఎంత జనాభా ఉందో ప్రభుత్వం బయటపెట్టాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. డెడికేటెడ్ కమిషన్ నివేదికను ఇప్పటి వరకు ప్రభుత్వం బయపెట్టలేదని, దాన్ని కూడా వెంటనే బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా లెక్కలు సరైనవా కావా అన్నది ప్రజలు తేల్చుకోగలుగుతారని తెలిపారు. సర్వే లో పాల్గొని వారికి మరోసారి అవకాశం ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిందని, రీ సర్వేకు సంబంధించి విస్తృతంగా ప్రచారం చేయాలని , టోల్ ఫ్రీ నెంబరులో ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ బీసీల అభివృద్ధికి ఎంతగానో కృషి చేసిందని, అందులో భాగంగానే బీఆర్ఎస్ పార్టీ పదవుల్లో బీసీలకు 51 శాతం అవకాశాలు కల్పిస్తున్నదని గుర్తు చేశారు. 2014 సమగ్ర కుటుంబ సర్వే ద్వారా తేలిన జనాభా ప్రకారం నిధులు ఖర్చు చేసుకున్నామని చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ ఉంటే అభివృద్ధిలో భారత్ ఎప్పుడో అమెరికాను దాటిపోయేదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ జాగృతి సంస్థ బీసీలకు న్యాయం కోసం పోరాటం చేస్తుందని, సామాజిక దృక్పథంతో పనిచేస్తున్న సంస్థ తెలంగాణ జాగృతి అని చెప్పారు. జాగృతి పోరాటాల వల్లనే అసెంబ్లీలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు, బతుకమ్మ పండగకు రాష్ట్ర హోదా సాధ్యమయ్యిందని గుర్తు చేశారు.




## ఏప్రిల్ 1 నుంచి కొత్త పింఛన్ విధానం

**హైదరాబాద్ ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** కేంద్రం ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త పెన్షన్ విధానం అమలుకు కసరత్తు పూర్తి చేసింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదంతో ఇక పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు యూపీఎస్ పథకం అమలు కానుంది. ఈ పథకం ఇప్ప టికే ఎన్పీఎస్ లో ఉన్న ఉద్యోగులకూ వర్తిస్తుంది. ఇది పాత పెన్షన్ పథకం, జాతీయ పెన్షన్ వ్యవస్థ రెండిరటి ప్రయోజనాలను కలిపి యూపీఎస్‌గా రూపకల్పన చేసారు. ఇప్పుడు ఉద్యోగులు దీని నుంచి పెన్షన్ పొందుతున్నారు. యూపీఎస్ అనేది ప్రభుత్వ కొత్త పథకం. జనవరి 24న ప్రభుత్వం యూపీఎస్ ను అధికారికంగా నోటిఫై చేసింది. ఎన్పీఎస్ కిందకు వచ్చే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఈ యూపీఎస్ పథకం వర్తిస్తుందని అధికారులు స్పష్టం చేసారు. వాజ్‌పేయి హయాంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు ఎన్‌పీఎస్‌ను ప్రవేశపెట్టారు. ఈ క్రమంలో పాత పెన్షన్ పథకం, ఎన్పీఎస్ ప్రయోజనాలను కలిపి తాజాగా యూపీఎస్‌గా రూపొందించారు. ఈ పథకంలో భాగంగా ప్రభుత్వ ఉద్యోగులు చివరిగా వారు తీసుకున్న జీతంలో 50శాతం పెన్షన్‌గా అందిస్తుంది. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువు భత్యం, కుటుంబ పెన్షన్, ఏకమొత్తం చెల్లింపు వంటి ప్రయోజనాలు అందుతాయి. ఎన్పీఎస్ కింద ఉన్న ఉద్యోగులకు సైతం యూపీఎస్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు కూడా యూపీఎస్ కింద ప్రయోజనాలను అందిస్తారు. యూపీఎస్ కింద ఉద్యోగి మరణించిన తర్వాత, పెన్షన్‌లో 60 శాతం అతని కుటుంబానికి కుటుంబ పెన్షన్‌గా ఇస్తారు.



## లవ్ జిహాదీ అడ్డుకట్టకు చట్టం

### ఏడుగురితో కమిటీ వేసిన మహా సర్కార్

**ముంబయి ఫిబ్రవరి 15(నిఘా న్యూస్)** 'లవ్ జిహాద్'ను అడ్డుకునేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలకు ఉపక్రమించింది. దీనిని అడ్డుకునే క్రమంలో ఓ చట్టం తీసుకొచ్చే ఆలోచన చేస్తోంది. ప్రేమపేరుతో మత మార్పిడులకు పాల్పడుతున్న ఘటనలను అడ్డుకోవడానికి ఏడుగురు సభ్యులతో ఓ కమిటీని వేసింది. మహారాష్ట్ర డీజీపీ సంజయ్ వర్మ ఈ కమిటీకి నేతృత్వం వహించనున్నారు. బలవంతపు మత మార్పిడుల కు సంబంధించి వేర్వేరు రాష్ట్రాల్లో అమల్లో ఉన్న చట్టాలు, ఈ తరహా ఘటనలను అడ్డుకొనేందుకు న్యాయపరంగా ఉన్న అవకాశాలను ఈ కమిటీ ప్రభుత్వానికి తెలియజేయనుంది. మహారాష్ట్రకు చెందిన శ్రద్ధా వాకర్‌ను ఆమె ప్రియుడు అఫ్తాబ్ పూనావాలా 2022లో ముక్కలుగా చేసి అంతమొందించాడు. దీంతో అప్పట్లో లవ్ జిహాద్ అంశం తెరపైకి వచ్చింది. హిందూ అమ్మాయిల్ని ప్రేమ పేరుతో వివాహం చేసుకుని మత మార్పిడులకు పాల్పడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తాయి. అప్పట్లో దీనిపై తీవ్రంగా చర్చ జరిగింది. ఈ అంశంపై తాజాగా అధికారంలోకి వచ్చిన భాజపా ప్రభుత్వం ఏడుగురు సభ్యులతో కమిటీని ఏర్పాటు చేసింది. అయితే, ఈ కమిటీ వేయడాన్ని విపక్షాలు తప్పుబట్టాయి. రాష్ట్రంలోని సమస్యలపై దృష్టి సారించాలని ఎన్సీపీ (శరద్ పవార్) నేత సుప్రియా సూలే ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టారు. ప్రేమ, పెళ్లి అనేవి వ్యక్తిగత వ్యవహారాలని పేర్కొన్నారు. ముస్లింలను వేధించడం, మతపరమైన ఉద్రిక్తతలను రెచ్చగొట్టడంపైనే ప్రభుత్వం దృష్టి సారించిందంటూ సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే అబు ఆజ్మీ పేర్కొన్నారు. 'లవ్ జిహాద్' అనేది ఓ అపోహ మాత్రమేనని కాంగ్రెస్ ఎమ్మెల్యే హుస్సేన్ దల్వాయి అన్నారు. దేశంలో ఎవరు ఏ మతాన్నైనా స్వీకరించే స్వేచ్ఛ రాజ్యాంగం కల్పిస్తోందని గుర్తు చేశారు. అయితే, దేశంలోనూ, మహారాష్ట్రలోనూ ఇలాంటి లవ్ జిహాద్ కేసులు బోలెడని భాజపా ఎమ్మెల్యే మంగళ్ లోధా ప్రభుత్వ నిర్ణయాన్ని సమర్థించుకున్నారు.

## నేంద్రగుంట వద్ద ఎన్టీఆర్ విగ్రహం

### స్థలాన్ని పరిశీలించిన చంద్రగిరి ఎమ్మెల్యే నాని



**చంద్రగిరి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం నేంద్రగుంట వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహం ప్రతిష్టకు స్థలం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,ప్రజా ప్రతినిధులు, స్థానిక నేతలతో కలిసి శనివారం పరిశీలించారు. నేంద్రగుంట హైవే మార్గం పక్కన త్వరలోనే ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిష్టిస్తామని చంద్రగిరి ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు,స్థానిక నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### జోనల్ కమిషనర్ ను కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ప్రధానంగా రోడ్డు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్ మొదలగు సంబంధించి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అలాగే పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వృక్షార్చణలో ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటండి



**రామంతాపూర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా చాలెంజ్ వ్యవస్థాపకులు సంతోష్ రావు ఆదేశాల మేరకు, వృక్షార్చనలో భాగంగా బిఆర్ఎస్ నాయకుడు గంధం నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పోస్టర్ ను ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మూడు మొక్కలు నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అనిల్, గౌతమ్ ప్రసాద్ పవన్, ప్రవీణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్ వార్షికోత్సవం

### అలరించిన విద్యార్థుల కవాతు, సాంస్కృతిక కార్యక్రమాలు



**ఉప్పల్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ ప్లే స్కూల్లో విద్యార్థుల స్నాతకోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. ఈ స్నాతకోత్సవ వేడుకలకు హైదరాబాద్ డిప్యూటీ కలెక్టర్ మాలతి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని దేశ ఉజ్వల భవిష్యత్తు భావి భారత పౌరులైన విద్యార్థుల చేతిలో ఉందని కొనియాడారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో ఉప్పల్ లిటిల్ పవర్ ప్లే స్కూల్ అందరి ఆదరణ అభిమానులను పొందుతుందన్నారు. తదుపరి యూకేజీ విద్యార్థులకు పట్టాల ప్రధాన కార్యక్రమం జరిగింది. విద్యార్థుల కవాతు ప్రదర్శన, సాంస్కృతిక విన్యాసాలు చూపరులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్ జోసఫ్, కరస్పాండెంట్ రెవరెండ్ బ్రదర్ అరుణ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# దిక్కుతో తోచని స్థితిలో జగన్ అసత్య ఆరోపణలు

- బిక్కవోలు బిజెపి అధ్యక్షునిగా గుడిమెట్ల దుర్గారెడ్డి,
- పెదపూడి బిజెపి అధ్యక్షునిగా ముమ్మిడి శివ
- అభ్యర్థులను ప్రకటించిన ఎమ్మెల్యే నల్లమిల్లి కృష్ణారెడ్డి



**బిక్కవోలు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొంకుదరు గ్రామంలో బిజెపి సంస్థాగత ఎన్నికల ప్రక్రియ అనంతరం అభ్యర్థులను అధికారికంగా ప్రకటించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ అనపర్తి నియోజకవర్గం సమస్థగత ఎన్నికల్లో భాగంగా ముందుగా అభ్యర్థుల నమోదు గ్రామ మండల జిల్లా స్థాయి ఎన్నికలు విశిష్టంగా నిర్వహించి నూతన జిల్లా అధ్యక్షుని పి.నాగేంద్ర సమక్షంలో బిక్కవోలు బిజెపి అధ్యక్షునిగా గుడిమెట్ల దుర్గారెడ్డి, పెదపూడి బిజెపి అధ్యక్షునిగా ముమ్మిడి శివను ప్రకటించడం జరిగిందని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ లోని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ మూడుకలసి కూటమిగా ఏర్పడి డబల్ ఇంజన్ సర్కార్ లా పని చేస్తూ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా శ్రమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి పునర్జీవం అందిస్తున్నారు గత 78 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ కు ఏ ప్రభుత్వం ఇవ్వని అభివృద్ధి కూటమి ప్రభుత్వం చేస్తూ ఉంటే దిక్కు తోచక ఏమీ చేయలేని పరిస్థితిలో రకరకాల విమర్శలు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేస్తున్నారని గత ఐదు సంవత్సరాల పాలనలో ఏ విధంగా విధ్వంసం జరిగింది. ఈ ఏడు నెలల కాలంలో ఏ విధంగా అభివృద్ధి చెందింది అనేది ప్రజలు గమనిస్తున్నారని ఇప్పటికైనా జగన్మోహన్ రెడ్డి గ్రహించాలని ఆయన అన్నారు. నూతనంగా ఎన్నికైన బిక్కవోలు పెదపూడి మండలాల బిజెపి అధ్యక్షులక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనపర్తి నియోజకవర్గం ఎన్డీఏ నాయకులు నియోజక వర్గంలోని నాలుగు మండలాల ఎన్ డి ఏ నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం సీట్లు కాదు, రిజర్వేషన్లు ఇవ్వాలి

### బీసీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమూర్తి



**పెబ్బేరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చెయ్యాలని బీసీ సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు కురుమూర్తి ఆధ్వర్యం లో వనపర్తి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం రిజర్వేషన్లకు హక్కుగా ఇవ్వాలి కానీ బిచ్చం ఇచ్చినట్లు ఉండకూడదని అన్నారు. అంతే గాని మా పార్టీ అధికారంలో ఉంది కాబట్టి మేము కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారంగా మా పార్టీ మాత్రమే 42శాతం సీట్లు ఇస్తామని రేవంత్ రెడ్డి చెప్పడం చాలా దుర్మార్గం 42 శాతం సీట్లు ఇస్తున్నాం దమ్ముంటే బీఆర్ఎస్ పార్టీ బిజెపి పార్టీ కూడా ఇవ్వండి అని చెప్పడం విడ్డూరంగా ఉంది. 42 శాతం రిజర్వేషన్లను ఇస్తున్నట్లు అసెంబ్లీలో తీర్మాణం చేసి పార్లమెంటుకు పంపించి అక్కడ అమోదించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నం స్థానిక సంస్థల ఎన్నికల్లో మాకు హక్కుగా రిజర్వేషన్లు ఇవ్వాలని కోరుతున్నాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ కమిషన్ దగ్గర రిపోర్ట్ తీసుకొని బిసి కాస్ట్ సెన్స్ ఆధా రంగా 42శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని చెప్పడం జరిగింది. సుప్రీంకోర్టు రాష్ట్రాలలో 50 శాతం కంటే ఎక్కువ రిజర్వేషన్ లు మించకూడదని కానీ ఎస్సీలకు 18శాతం ఎస్టీలకు 11శాతం పోతే మిగిలేది 21శాతం అంటే గత ప్రభుత్వంలో అమలైన రిజర్వేషన్ల శాతం 23 శాతం ఇప్పుడు అంతకన్నా తక్కువనే వస్తుంది. మా జనాభా ప్రకారం రిజర్వేషన్ ఇవ్వాలి. కాబట్టి వెంటనే కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలనీ డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ అల్లాడి భగవంతు గౌడ్, జిల్లా నాయకులు కృష్ణ, బాలరాజు, వెంకటేష్, పట్టణ అధ్యక్షులు ఉందేకోటి అంజి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల అభ్యున్నతికి విశేష కృషి చేసిన సేవాలాల్

### కార్పొరేటర్ బన్నాల గీత



**చిలుకా నగర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ చౌరస్తాలో శ్రీ తుల్జా భవాని లంబాడి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సద్గురు సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా బంజారా బిడ్డలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. బంజారాల అభ్యున్నతి కోసం మహనీయుడు సేవాలాల్ మహారాజ్ ఎంతో కృషి చేశారన్నారు. సేవాలాల్ మహారాజ్ గొప్పతనాన్ని చాటేందుకు కేసీఆర్ ప్రభుత్వ హయాంలో వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించి గౌరవించుకున్నామన్నారు. హైదరాబాద్ నగర నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ పేరుతో లంబాడా బిడ్డల ఆత్మగౌరవం ఉట్టిపడేలా బంజారా భవన్ నిర్మించుకున్నామని గుర్తు చేశారు. సేవాలాల్ మహారాజ్ స్వప్నమైన తండా రాజ్యాన్ని సాకారం చేస్తూ రాష్ట్రంలోని తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి 'మా తండాలో మా రాజ్యం' అనే గిరిజనుల చిరకాల ప్రజాస్వామిక ఆకాంక్షను కెసిఆర్ నెరవేర్చారన్నారు. గ్రామ పరిపాలనలో వారిని భాగస్వాములను చేశారు. గిరిజన బిడ్డల ఆత్మగౌరవం పరిఢవిల్లేలా వారి ప్రతిభను చాటేందుకు ఎస్టీ ఓవర్సీస్ స్కాలర్ షిప్, పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సీఎంఎస్టీఈఐ వంటి కార్యక్రమాలను కెసిఆర్ చేపట్టారని స్పష్టం చేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు కొర్ర కృష్ణ నాయక్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, పత్లావత్ చంద్రబోస్, సుమన్ నాయక్, బోనత్ సంతు, కొర్య రమేష్, సునీల్ నాయక్, వాసు నాయక్, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుందర్, హనీఫ్, అశోక్ ముదిరాజ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మనిషి కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం

### సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి



**అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** కామ్రేడ్ బొమ్మగాని ధర్మ బిక్షం ప్రజల మనిషి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. ధర్మబిక్షం 103 వ జయంతి సందర్భంగా శనివారం భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్టు ప్రధాన చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ జాతీయ సమితి సభ్యులు మునుగోడు మాజీ శాసన సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ బొమ్మ గానీ ధర్మ బిక్షం మూడు పర్యాయాలు శాసన సభ్యులుగా రెండుసార్లు పార్లమెంట్ సభ్యునిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సిపిఐ పార్టీ పక్షాన పేదలకు సేవలందించిన నిజమైన ప్రజా మనిషిగా మన్ననలు పొందారని అన్నారు. స్వాతంత్ర సంగ్రామంలో పాల్గొని సుమారు ఆరు సంవత్సరాలుగా కఠిన కారాగార శిక్ష అనుభవించిన నిజమైన భారత విప్లవ కారుడని, భూ పోరాటాలు నిర్వహించి 4,500 ఎకరాల సాగు భూమిని పేదలకు పంచిన మహా నాయకుడు కామ్రేడ్ ధర్మ బిక్షం అని, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా కార్మిక నాయకుడిగా ఎన్నో సేవలు పంచిన నాయకుడుగా, పేద విద్యార్థుల వసతి గృహాలు నడపటం కోసం ఒకచేతిలో బిక్షం అడిగి మరో చేతితో దానం చేసిన సందర్భంగా రాజ్ బహదూర్ వెంకట్రాంరెడ్డి, బిక్షం కాస్త ధర్మ బిక్షంగా పేరు పొందారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు సిపిఐ సీనియర్ నాయకులు ఉజిని రత్నాకర్ రావు, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారీ, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్, జిల్లా సమితి సభ్యులు అజ్మీర్ హరిసింగ్ నాయక్, కేతరాజు నర్సింహ, మండలపార్టీ నాయకులు దాసరి ప్రసాద్, యాదగిరి, చందన, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్: బర్రె జహంగీర్





**భువనగిరి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ శ్రీసేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా గిరిజన బిడ్డలందరికి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం భువనగిరి మున్సిపల్ పట్టణంలోని బంజారాహిల్స్ లో 31 వ వార్డులో గిరిజన నాయకులు ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమాన్ని మాజీ కౌన్సిలర్ బానోతు వెంకట నరసింహ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బర్రె జహంగీర్ మాట్లాడుతూ బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్, ఆ మహనీయుడు చూపిన ఆదర్శ మార్గంలో మానవ శ్రేయస్సు కోసం మనందరం కృషి చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ప్రభుత్వ హయాంలో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు గిరిజన సోదరులకు ప్రత్యేక సెలవు దినంగా ప్రకటించడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆశయాలు కొనసాగిద్దాం – గాంధీ కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని సంత్ సేవాలాల్ స్వాతంత్రానికి పూర్వం మాత్మ గాంధీ కంటే ముందే ఈ దేశంలో అహింసా పాటిస్తూ బ్రిటిష్ కాలంలో మతమార్పిడిలు, ఆంగ్లేయులపై ధర్మం తప్పదని మతం మారొద్దని ఆధ్యాత్మిక ఆర్థిక సంస్కరణలు బంజారా సమాజంలో తీసుకువచ్చి నూతన అధ్యాయానికి నాంది పలికి బంజారా సమాజం కోసం కృషి చేసిన మహనీయులు సేవాలాల్ అహింసాయుతంగా పోరాడాడు. ఈనాడు ఈ దేశంలో ఆచరిస్తున్న ఆర్థిక విధానాలను ఆనాడే ఆయన బోధించారు. ఆయన చూపిన మార్గంలో హింస పాపమని, శాంతి మార్గం గొప్పదని మత్తు, ధూమపానాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారా యువకులకు విజ్ఞప్తి చేశారు. ఇండోర్ స్టేడియంలో ప్రభుత్వం కేటాయించిన ప్రభుత్వ స్థలంలో బంజారా భవానికి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, పార్లమెంటు సభ్యుల దృష్టికి తీసుకుపోయి భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ వెంకట్ నర్సింగ్ నాయక్, బంజారా నాయకులు ఛత్రు నాయక్, రిటైర్డ్ ఉద్యోగులు జానయ్య నాయక్, సోమ్లా నాయక్, బిచ్చా నాయక్, పూజారి బీమా నాయక్, పిఎంసి రాష్ట్ర కన్వీనర్ సిరిపంగా శివలింగం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటికెల దేవేందర్ మాదిగ, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎనగండ్ల సుధాకర్, హెచ్ఎం రవీందర్ నాయక్,గుగులోత్ వెంకన్న నాయక్, మాలో అప్పయ్య నాయక్, భాస్కర్ నాయక్, నరేందర్ నాయక్, సంతోష్ నాయక్, బబ్లూ నాయక్,మాజీ కౌన్సిలర్ లలిత నాయక్ తదితరులు పాల్గొని శ్రీశ్రీకి సద్గురు సేవాలాల్ నాయక్ కు నివాళులర్పించడం జరిగింది.

## పాకాలలో మహా భక్తి పోస్టర్లు డైరీల ఆవిష్కరణ



**చంద్రగిరి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** పాకాల మండలం మండల పరిషత్ కార్యాలయంలో మహా భక్తి ఛానల్ పోస్టర్లను, డైరీలను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, స్థానిక నేతల సమక్షంలో శనివారం ఆవిష్కరించినారు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ పదహారేండ్లుగా నిజాలను నిర్భయంగా వెలికి తీసి రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా ప్రజలకు వాస్తవాలను చూపిస్తున్న మహా న్యూస్ చైర్మన్ మారెళ్ళ వంశీ నూతనంగా మహా భక్తి ఛానల్ ఆవిష్కరిస్తున్న తరుణంలోమహా న్యూస్ వంశీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కర్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ నూతన కార్యవర్గం

### జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

### హాజరైన అల్లం నారాయణ, మారుతి సాగర్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (143) కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని శనివారం యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు అల్లం నారాయణ, ప్రధాన కార్యదర్శి ఆస్కాన్ని మారుతి సాగర్ లు ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా నిమ్మల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కోహీర్ నాగరాజు యాదవ్, కోశాధికారిగా సదా మహేష్ లను నియమిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. నియామక ఉత్తర్వులను రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.మారుతి సాగర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్కే దయాసాగర్లు త్వరలో మిగతా పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. జర్నలిస్టు సంక్షేమ కోసం గత పది సంవత్సరాలుగా టీయూడబ్ల్యూజే 143 ఆధ్వర్యంలో అనేక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. కూకట్ పల్లిలో అర్హులైన జర్నలిస్టులందరికీ సంక్షేమ కార్యక్రమాలు అందేలా, వారి సమస్యల పరిష్కారానికి మన యూనియన్ తరపున కృషి చేయాలని కోరారు.

## హబ్సిగూడ లో సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు

### ఉప్పల్ అసెంబ్లీ బిజెపి గిరిజన మోర్చా కన్వీనర్ బానోత్ రమేష్ నాయక్



**హబ్సిగూడ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** వెలుగుట్ట ఆలయ కమిటీ, ఉప్పల్ అసెంబ్లీ బీజేపీ గిరిజన మోర్చా కన్వీనర్ బాణోత్ రమేష్ నాయక్ ఆధ్వర్యంలో శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలు, భోగ్ భండార్ కార్యక్రమాలు హబ్సిగూడ డివిజన్ పరిధిలోని వెలుగుట్ట వద్ద ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విచ్చేసిన అతిథులు గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ అడుగు జాడల్లో నేటి యువకులు పయనించాలని అలాగే హిందూ ధర్మ జాగరణ వంటి కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కార్పొరేటర్లు కక్కిరేణి చేతన, బండారు శ్రీవాణి, ఉప్పల్ నియోజకవర్గం బీజేపీ కన్వీనర్ దేవసాని బాలచందర్, మాజీ కౌన్సిలర్లు చింతోజు శ్రీనివాసాచారి, బానోత్ గోవర్ధన్ నాయక్, సీనియర్ నాయకులు వెంకన్న గౌడ్, సోమశేఖర్ గౌడ్, రవీంద్ర రెడ్డి, సంజయ్ పటేల్, పడతీయ నాయక్,ప్రధాన కార్యదర్శులు ప్రవీణ్, ఏల్లా చారీ, ఆలే నరేంద్ర,వెంకన్న, కొండేరు స్రవంతి, నందా నాయక్, రాజు నాయక్, కిషన్ నాయక్,కోటి,దినేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మ పెట్టు ప్రైజ్ కొట్టు



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** స్కూల్ విద్యార్థులు 'ప్రకృతి పర్యావరణ' అంశంపై గీసిన "బొమ్మ పెట్టు – ప్రైజ్ కొట్టు " అని ప్రముఖ పర్యావరణ పరిరక్షణ సంస్థ 'ఈపీడీసీ' (ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ అండ్ డెవలప్మెంట్ కౌన్సిల్) పిలుపునిస్తోంది. ఇంటివద్దే బొమ్మ గీసి "ఆర్ట్ .ఇపిడిసిండియా. కామ్" వెబ్సైటు లో అప్లోడ్ చేయాలని సంస్థ సూచించింది. జూనియర్–సీనియర్ విభాగాల్లో 5వేలు, 3వేలు, 2వేల రూపాయలు ప్రధాన బహుమతులతోపాటు మరో 10 మందికి కనసోలేషన్ బహుమతులు ఇవ్వనున్నట్లు తెలిపింది. ప్రతి విద్యార్థి 'పార్టిసిపేషన్ సర్టిఫికెట్ ' 24 గంటల తర్వాత డౌన్లోడ్ చేసుకోవచ్చని, విజేతలకు బహుమతులు మార్చి 22 అంతర్జాతీయ నీటి దినోత్సవం సందర్భంగా ప్రదానం జరుగుతుందని సంస్థ ప్రకటనలు తెలిపింది. విద్యార్థులూ త్వరపడండి.. పర్యావరణ పరిరక్షణ తోనే మానవ మనుగడ. అది విద్యార్థుల అవగాహన తోనే సాధ్యం..! పూర్తి వివరాలు వెబ్సైటు లో ఉన్నాయని సంస్థ ప్రతినిధి తెలిపారు.

# పాకాల పంచాయతీలో స్వచ్ఛ దివస్

## హాజరైన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల గ్రామ పంచాయతీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును శనివారం పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సందర్శించారు. ప్రజలకు తడి చెత్త,పొడి చెత్తపై అవగాహన కల్పించారు.చెత్త నుండి సంపద తయారీ కేంద్రంలో పనిచేస్తున్న పలువురు పారిశుధ్య కార్మికులను సన్మానించి వారికి కిట్లను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, పాకాల జడ్పిటిసి నంగా పద్మజ, డి.ఎల్.పి.ఓ సురేష్ నాయుడు, జిల్లా పంచాయతీ అధికారి డి.సుశీల దేవి పంపిణీ చేశారు. కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ కస్తూరి విచ్చేసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ తిరుపతి సాకారం కావాలంటే ప్రజలు, ప్రజా ప్రతినిధులు,స్వచ్ఛంద సంస్థలు,అన్ని రంగాల ప్రజల భాగస్వామ్యంతోనే సాకారం అవుతుందని చంద్రగిరి ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరు చేసి చెత్త సేకరించడానికి వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని తెలియజేశారు. స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో గ్రామ స్థాయి నుండి మండల, డివిజన్, మునిసిపల్ స్థాయి వరకూ ప్రతి ఒక్కరూ ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు,ప్రజా ప్రతినిధులు,అన్ని వర్గాల ప్రజలు అంకిత భావంతో భాగస్వాములు కావాలని అప్పుడే స్వచ్ఛాంధ్ర-స్వచ్ఛ సాకారం అవుతుందని పిలుపునిచ్చారు. ప్రతినెల మూడో శనివారం మనకి స్వచ్ఛ-ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గత నెల నుండి ఈ కార్యక్రమం నిర్వహించు కుంటున్నామని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిలోని చెత్తను తడి చెత్త,పొడి చెత్తను వేరు చేసి, వారి ఇంటి వద్దకు వచ్చే పారిశుధ్య కార్మికులక అందించాలని, అందుకొరకు బుట్టలు అందించామని అన్నారు. తప్పకుండా ఇలా చెత్తను వేరు చేసి వేర్వేరు బుట్టల్లో లేదా బ్యాగుల్లో వేసి చెత్త సేకరించేందుకు వచ్చే వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని కోరారు. తడి పొడి చెత్తంతా కలిపి ఒకే దాంట్లో వేస్తే వాటిని విడదీయడానికి చాలా ఇబ్బంది అవుతుందని తెలియజేశారు. ప్లాస్టిక్ కవర్లు వాడితే అవి మట్టిలో కలిసిపోవని, అలాగే సంవత్సరాల తరబడి భూమి పొరల్లో ఉండిపోతాయని, తద్వారా పర్యావరణం దెబ్బ తింటుందని అన్నారు. ప్లాస్టిక్ వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు ఉన్నాయని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకుండా ఉంటే చెత్త పేరుకుపోయి దోమలు ఈగలు పెరుగుతాయని, దోమల వల్ల మలేరియా డెంగ్యూ లాంటి పలు జ్వరాలు, టైఫాయిడ్ కలరా వంటి రోగాలు ప్రబలుతాయని తెలిపారు. ఆకుపచ్చ రంగు చెత్త బుట్టలో తడి చెత్త వెయ్యాలని సాధారణంగా తెలియజేశారు. మిగిలిన అన్నం, కూరలు, మిగిలిపోయిన మాంస పదార్థాలు, అన్నం తిన్న తర్వాత మిగిలిన వ్యర్థాలు పువ్వులు, కొబ్బరి పీచు,కూరగాయలు, తొక్కలు, కోడిగుడ్డు పెంకులు, పనికిరాని చీపుర్లు, కాంచిన టీ,కాఫీ పొడి వంట గదిలో ఉత్పత్తి అయ్యే వ్యర్థపదార్థాలు పెరటి నుండి, పంట నుంచి వచ్చే ఆకులు మొక్కలు పండ్ల తొక్కలు, పచ్చగడ్డి, ఎండు గడ్డి తదితరాలను తడి చెత్త బుట్టలో వేయాలని సూచించారు. రానున్న కాలంలో ప్రమాదకరమైన పదార్థాలు పెయింట్స్, ద్రావకాలు మోటర్ ఆయిలు,పాదరసం కలిగిన వ్యర్థాలు, పురుగు మందులు, కలుపు సంహారకాలు, ఎలక్ట్రానిక్స్ కంప్యూటర్లు,టెలివిజన్,మొబైల్ ఫోన్, రిఫ్రిజిరేటర్ ల భాగాలు, బ్యాటరీలు,మందు గుండు సామాగ్రి, కారు బ్యాటరీలు తదితరాలు ప్రమాదకరమైన వ్యర్థాలుగా ఎరుపు రంగు బుట్టలలో వేయాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు బోయపాటి నాగరాజు నాయుడు,టిడిపి చంద్రగిరి నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కృష్ణమనేని సావిత్రి,టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు చాముండేశ్వరి,మీనా,ఎంపీడీఓ అరుణ, ఈఓపీఆర్డీ శశిరేఖ,ఏఓ రవిచంద్ర, సెక్రటరీ లావణ్య,వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

# జనసేనలో చేరిన వైసీపీ శ్రీకాళహస్తి మాజీ అధ్యక్షులు కొట్టిడి మదు



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణ వైసీపీ మాజీ పట్టణ అధ్యక్షుడు కొట్టిడి మదు జనసేన పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు నచ్చి జనసేన పార్టీ లో నియోజకవర్గ ఇన్చార్జి వినుత కోటా సమక్షంలో చేరారు. కొట్టిడి మదుకు, వినుత కోటా పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాజకీయాలలో కాంగ్రెస్ పార్టీ, తరువాత వైసీపీ పట్టణ పార్టీ అధ్యక్షుడుగా పనిచేసి రాజకీయ అనుభవం కలిగిన కొట్టిడి మదు పార్టీ లో చేరడం సంతోషంగా ఉందని వినుత పేర్కొన్నారు. ఆయన చేరికతో శ్రీకాళహస్తి పట్టణంలో పార్టీ మరింత బలపడేందుకు దోహద పడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కొట్టిడి మదు మాట్లాడుతూ వైసీపీ విధానాలు నచ్చక ఇటీవలే వైసీపీ కి రాజీనామా చేశానని, జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలు, పార్టీ సిద్ధాంతాలు నచ్చి ఆయన ప్రజలకు చేస్తున్న నిస్వార్థ సేవను చూసి జనసేన పార్టీ లో చేరానని, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు తోట గణేష్, కావలి శివకుమార్, పేట చంద్రశేఖర్, రాజ్య లక్ష్మి, లక్ష్మి, కవిత, సురేష్, వెంకట రమణ, దుమ్ము రాయల్, దినేష్ తదితరుల పాల్గొన్నారు.

# నిజాయితీకి నిలువెత్తు రూపం ధర్మభిక్షం

- గీత పనివారల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సత్యనారాయణ, దూసరి శ్రీరాములు
- ఘనంగా ధర్మ బిక్షం జయంతి వేడుకలు



**ఖమ్మం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** జీవిత కాలం పేదల అభ్యున్నతి కోసం గీతపనివార్ల హక్కుల కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎంపి బొమ్మగాని ధర్మభిక్షం చిరస్మరణీయుడని గీతపనివార్ల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు తొండల సత్యనారాయణ, దూసరి శ్రీరాములు తెలిపారు. యుక్త వయస్సులోనే వామపక్ష భావాన్ని అలవర్చుకున్న ధర్మభిక్షం చివరి వరకు కమ్యూనిస్టు పార్టీ నాయకునిగా, ఎర్రజెండా నీడలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా ఖమ్మం వన్ టౌన్ సిపిఐ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ, శ్రీరాములు మాట్లాడుతూ, ఆల్ హైదరాబాద్ స్టూడెంట్ ఫెడరేషన్లో చేరిన ధర్మభిక్షం నాటి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన అనేక పోరాటాలకు నేతృత్వం వహించారన్నారు. నిమ్న వర్గాలకు ఉన్నత విద్యను అందించే లక్ష్యంతో హాస్టల్ స్థాపించాడని వారు తెలిపారు. మూడుసార్లు ఎమ్మెల్యే గా, రెండు సార్లు నల్లగొండ ఎంపిగా గెలుపొందిన ధర్మభిక్షం నిజాయితీకి నిలువెత్తు రూపంగా నిలిచారన్నారు. గీతపనివార్ల హక్కుల కోసం, సంక్షేమం కోసం ఆయన తన పోరాటాన్ని తుదిశ్వాస వరకు కొనసాగించారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, పగడాల మల్లేష్, గీతపనివార్ల సంఘం నాయకులు కె.వాసు, సిపిఐ నాయకులు మాదుగుల నాగేశ్వరరావు, మాలకొండయ్య, కంపసాటి వెంకన్న, నర్సింహారావు, ఎస్.కోటేశ్వర రావు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# మోడీని విమర్శించేముందు.. రాహుల్ గాంధీ కులం ఏంటో చెప్పండి

## బీసీ జాతీయ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి హనుమంతు



**హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** నరేంద్ర మోడీ బీసీ కాదంటూ సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, తన పదవిని కాపాడుకునే పనిలో భాగంగానే చేస్తున్నాడని, దేశంలోని బీసీల అందర్నీ అవమాన పరిచేలా, కించపరిచేలా రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి వడ్డేపల్లి హనుమంతు అన్నారు. ముందు రాహుల్ గాంధీ కులం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ దేశానికి ఆయనకు ఏం సంబంధం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ఇకపై నరేంద్ర మోడీ మీద కుల ప్రస్తావన పేరిట బీసీ కాదని విమర్శలు చేస్తే సహించేది లేదని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. 2014 తర్వాత నరేంద్ర మోడీ ఈ దేశానికి ప్రధానమంత్రి అయిన తర్వాత ఒక బీసీగా గర్వ పడుతున్నామని, దేశంలోని అనేక రకాల సమస్యలు బీసీలకు సంబంధించినవి పరిష్కారం చూపించారని తెలిపారు. కేంద్ర మంత్రివర్గంలో 27 మందికి బీసీలకు అవకాశం కల్పించిన గొప్ప వ్యక్తి మన బీసీ ప్రధానమంత్రి అని వడ్డేపల్లి హనుమంతు కొనియాడారు. అదే విధంగా దేశంలో బీసీ కమిషన్ కు రాజ్యాంగబద్ధ హోదా ఇచ్చి బీసీలకు సమున్నతమైన గౌరవం, విలువ, హోదా దక్కే విధంగా మోడీ పాటు పడుతున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ఏం చేశారని ప్రశ్నించారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో, పంచాయతీ ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు, బీసీ సబ్ ప్లాన్ పేరిట సంవత్సరానికి 20 వేల కోట్ల బడ్జెట్ తో పాటు ఐదేళ్లలో లక్ష కోట్లు బీసీలకు కేటాయిస్తామన్నారు. బీసీ బందు పేరిట 20 లక్షల రూపాయల ఆర్థిక సాయం, బీసీ విద్యార్థులకు స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్లు వేల కోట్ల మెస్ బకాయిలు, బీసీ ఫెడరేషన్లు, బీసీ విద్యార్థులకు విదేశీ విద్యా సాయం కోసం ఇస్తానన్న 20 లక్షల రూపాయల ఓవర్సీస్ స్కాలర్షిప్, బీసీలకు కులాల వారీగా వృత్తులకు చేస్తానన్న సాయం, ఏ ఒక్క హామీ కూడా బీసీలకు ఇప్పటివరకు అమలు చేయలేదని జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ వడ్డేపల్లి హనుమంతు విమర్శించారు. ఇకపై మోడీ కుల ప్రస్తావన పేరిట వ్యాఖ్యలు చేస్తే ఎంతటి వారినైనా సహించేది లేదని వడ్డేపల్లి హనుమంతు హెచ్చరించారు.

# కుల గణన సర్వేలో పాల్గొనని వారికి అవకాశం

## ఎంపీడీవో జితేందర్ రెడ్డి



**వలిగొండ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కులగణన సర్వేలో గతంలో సర్వే లో నమోదు చేసుకొనని వారు, తిరిగి నమోదు చేసుకొనుటకు టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 ద్వారా పేరు నమోదు చేసుకుంటే వారి ఇంటికి వచ్చి సర్వే ఫారంను పూర్తి చేయడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి ఈ కులగనను నమోదు కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ప్రజాపాలన సేవా కేంద్రంలో ప్రత్యక్షంగా హాజరై వారి కుటుంబ సభ్యుల వివరాలు తీసుకొని సర్వే ఫారం నింపి అప్లోడ్ చేసుకోవలెను. అదేవిధంగా ఆన్లైన్లో సామాజిక కులగణన సర్వే ఫారం డౌన్లోడ్ చేసుకొని పూర్తి స్థాయిలో ఫారం నింపిన దరఖాస్తులు ప్రజాపాలన సేవా కేంద్రం ఎంపీడీవో కార్యాలయంలో సమర్పించి అప్లోడ్ చేసుకోవచ్చును. కావున వలిగొండ మండలంలోని వివిధ గ్రామాలు ఈ అవకాశాన్ని వినియోగించవలసిందిగా మండల ప్రజలకు తెలియజేయునైనది. గతంలో సర్వేలో పాల్గొనని కుటుంబ సభ్యులు మిగిలి ఉన్న వారు దయచేసి ఈ అవకాశాన్ని వినియోగించుకొని 100 శాతం సర్వే పూర్తి చేసుకొనుటకు సహకరించవలసిందిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# పెదపూడిలో అభయాంజనేయ స్వామి విగ్రహ ఆవిష్కరణ

## పెద్దపూడి మండలంలో పలు దైవ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెదపూడి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** కాకినాడ జిల్లా పెదపూడి మండలం పెదపూడి గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి భారీ విగ్రహ ఆవిష్కరణ, అచ్చుతాపురత్రయం గ్రామంలో వెంకటేశ్వర స్వామి సంబరం కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు పి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ మతం ఆధ్యాత్మికంగా రక్షణ నిస్తుందని హిందూ సాంప్రదాయాలు వెనక సైన్స్ తో కూడుకున్న మంచి ఉంటుందని వారు అన్నారు అంతేగాకుండా ఇతర మతాలను గౌరవిస్తూ మన మతాన్ని ఆచరించడంలో ఎంతో ఆనందం ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# యాదవ కాలనీలో రోడ్డు పనులు ప్రారంభం



**పెబ్బేరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండలంలోని రంగాపురం గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులకు గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్ భూమిపూజ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రూ. 5లక్షల నిధులతో గ్రామంలోని యాదవ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఆయన స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయించి గ్రామంలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల్ని పూర్తి చేస్తామన్నారు. సిసి రోడ్డు నిర్మాణానికి నిధుల మంజూరుకు కృషి చేసిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి గ్రామం తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రదీప్ కుమార్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కావలి చిన్నోడు, ఉపాధ్యక్షులు దాది రాముడు, తిక్కారెడ్డి, కటికల ఎల్లస్వామి,దాది శేఖర్, తెలుగుబీసన్న, రామాంజనేయులు, జంపన్న, సర్వల్, కారోబార్ రాము తదితరులు పాల్గొన్నారు.

# సంత్ సేవాలాల్ స్ఫూర్తితో బంజారాలు ఎదగాలి

## ఘనంగా నివాళులు అర్పించిన ఎమ్మెల్యే సబితా రెడ్డి



**మహేశ్వరం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బంజారా జాతి హక్కుల, సమాజ సేవ కోసం సేవలాల్ మహారాజు తన జీవితాన్ని అంకితం చేశారని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి కొనియాడారు. మహేశ్వరం మండలం ఉప్పు గడ్డ తండా, డబల్ బెడ్ రూమ్స్ వద్ద నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. స్వామివారికి మాత జగదాంబ అమ్మవారికి పూజలు నిర్వహించారు. బంజారాలు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పి.సబితా రెడ్డి పాల్గొన్నారు. బంజారా అభివృద్ధి కోసం మాజి సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సబితా రెడ్డి తనయుడు కౌశిక్ రెడ్డి, మహేశ్వరం మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్డీవో పై దళిత సంఘాల ఆగ్రహం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** విశాఖ ఆర్డీవో శ్రీలేఖ వ్యవహార తీరుపై దళిత మహిళా ప్రజా సంఘాల రాజకీయ పార్టీల జర్నలిస్టులు నేతలు మండిపడ్డారు. ఉత్తరాంధ్ర ప్రజా సంస్థ కన్వీనర్ లీడర్ పత్రికా సంపాదకులు వివి. రమణమూర్తికి విశాఖ ఆర్డీవో శ్రీలేఖ తనకు లేని అధికారాలను కట్టబెట్టుకుని చట్టవిరుద్ధమైన నోటీస్ ఇచ్చారన్నారు. ఆర్డీవో శ్రీలేఖ పంపిన నోటీసులు చట్ట విరుద్ధంగా ఉందని శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారంతా ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**నాచారం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** నాచారం వెస్లీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ 2006-2007 బ్యాచ్ శనివారం బొమ్మకు బాలయ్య హాల్లో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 18 ఏళ్లు పూర్తి కావడంతో కార్యక్రమాన్ని గురువులతో విద్యార్థులు కలిసి వైభవంగా నిర్వహించారు.2006-2007 బ్యాచ్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , తెలంగాణ రాష్ట్రం వరంగల్, హైదరాబాదు, తదితర ప్రాంతాల్లో స్థిరపడిన కొంత మంది పూర్వ విద్యార్థులు అందరు ఒకే వేదికపై కలుసుకొని అలనాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పిన రామప్ప, ఇమాన్యుల్, సుమిత్ర, పంచరత్నం, గంగాదేవి గురువులను ఆహ్వానించి వారి ఆశీర్వాదం పొందారు, కేకు కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయుల విద్యాబోధనను గుర్తు చేసుకొని వారిని కొనియాడారు. ఆ తర్వాత ఉపాధ్యాయులను పూలమాల, మోమెంటోస్, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ సమాజ శ్రేయస్సు కోసం యువత పాటుపడాలని అన్నారు. జీవితంలో ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రులను, గురువులను మర్చిపోవద్దన్నారు. అనంతరం గురువులతో విద్యార్థులు జ్ఞాపికలను అందుకున్నారు. అనంతరం గురువులు విద్యార్థులు కలిసి ఆటపాటలతో ఆనందంగా గడిపారు.

# బిసిలకు అన్యాయం చేసిన కాంగ్రెస్



**అంబర్ పేట, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనగదొక్కడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే పేరుతో డ్రామాలాడు తుందని, ఈ సర్వేలో ఐదున్నర శాతం బిసిల జనాభాను తగ్గించి 22 లక్షల మంది లేనట్టుగా లెక్క చూపిస్తుందని గోల్నాక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏ.సురేష్ గౌడ్ ఆరోపించారు. శనివారం గోల్నాక గోవింద్ నగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపట్టిన కులగణన అంతా తప్పుల తడకా అని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ పరిపాలనలో బిసిలకు తీరని అన్యాయం జరిగిందన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం బిసిలను ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేసిందన్నారు. గత ప్రభుత్వం బిసి బంధు పథకం ద్వారా బడుగు బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతికేత రావడంతో ప్రభుత్వం మళ్లి కుల గణన చేపడుతున్నట్టు ప్రకటించిందన్నారు. బిసిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బిసి వర్గాలకు బ్యాంకు లోన్లు,సబ్సిడీలు, ఆదాయపు పన్ను మినహాయింపు చేయాలని ఆయన కోరారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వం బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని సురేష్ గౌడ్ డిమాండ్ చేశారు.

# రాజ బొల్లారం తండాలో సేవాలాల్ జయంతి వేడుకలు

## హాజరైన పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్



**మేడ్చల్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** సేవాలాల్ మహారాజ్ 286 వ జయంతి వేడుకలను మేడ్చల్ మండలం రాజ బొల్లారం తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో పుట్టి దేశంలో ఉన్న 12 కోట్ల మంది బంజారా జాతికి ఆరాధ్యుడయ్యాడు. ఈ జాతికి నడవడిని అందించి దిక్సూచిగా నిలిచారు.ఇవాల్టికి కూడా గూడుకి, ఉపాధికి దూరమై కష్టనష్టాలు అనుభవిస్తున్న జాతి లంబాడా జాతి అని అన్నారు. ఆనాడు పరాయి పాలనకు వ్యతిరేకంగా భూమాతను కాపాడడం కోసం, స్వేచ్ఛ కోసం జరిగిన పోరాటంలో సాహసవంతమైన పాత్ర పోషించిన జాతి ఇది. క్షత్రియ ధర్మాన్ని పాటించారు. వీరంతా భూమిని, కష్టాన్ని, ధర్మాన్ని నమ్ముకున్నవారు. ఈ బాధలన్నీ బయటపడే రోజు త్వరలోనే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, బంజారా సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా బీసీ మేధావుల ఫోరం కన్వీనర్ గా బొల్లంపల్లి



**బాలాపూర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** రంగారెడ్డి జిల్లా బీసీ మేధావుల ఫోరం కన్వీనర్ గా బొల్లంపల్లి ఆంజనేయులు నియమితులైనారు. బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి చిరంజీవులు శనివారం ఆంజనేయులును రంగారెడ్డి జిల్లా బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం రంగారెడ్డి జిల్లా కన్వీనర్ గా నియామకపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చిరంజీవులు మాట్లాడుతూ బీసీలు విద్య, ఉద్యోగం, రాజకీయ ప్రాతినిధ్యం కోసం బీసీ ఇంటలెక్చువల్స్ ఫోరం పనిచేస్తుందన్నారు. బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పని చేయడంతో పాటు బీసీల అస్తిత్వం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు యూనియన్ మాజీ అధ్యక్షుడు అనంతుల శ్రీనివాస్, సోషల్ జస్టిస్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చామకూర రాజు, గోర శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్ముంటే తండ్రి కొడుకు, బావ రాజీనామా చేయండి

- రాజీనామా చేసి మళ్ళీ గెలవండని కేటీఆర్ కు సవాల్
- అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇల్లు
- సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా
- కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు అవుతుందని, ఇల్లు నిర్మించుకుంటామనే భరోసా ఉన్న వారంతా ఇళ్ల నిర్మాణం చేపట్టు కోవచ్చునని, సాగుకు యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా అందుతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. శనివారం వనపర్తి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా ప్రతి ఒక్కరికి అందుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని రాజీనామా చేయాలంటూ ఇటీవల కేటీఆర్ మాట్లాడిన మాటలకు ఎమ్మెల్యే తీవ్రంగా స్పందించారు. దమ్ముంటే తండ్రి కొడుకు, బావ ముగ్గురు రాజీనామాలు చేసి మళ్లీ గెలవాలని మీకు డిపాజిట్లు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఖాయమని ఆయన సవాల్ విసిరారు. పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని పూర్తిగా దివాలా తీయించిన మీరు నేడు గ్రామ గ్రామాన హరికథలు చెప్తే నమ్మేవారు ఎవరూ లేరని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అధికారం కోల్పోయిన నాయకులు గ్రామాల మీద పడి అబద్ధాలు ప్రచారం చేస్తూ తిరుగుతున్నారని అటువంటి వారిని ఎవరు నమ్మరాదని ఎమ్మెల్యే సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు మెంబర్ నుంచి జెడ్పిటిసి వరకు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ సూచించిన అభ్యర్థులను గెలిపించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన వనపర్తి మండలం,వనపర్తి పట్టణానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మీ,షాదీ ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మాజీ ఎంపీపీ కిచ్చారెడ్డి, వనపర్తి మార్కెట్ వైస్ చైర్మన్ రామకృష్ణా రెడ్డి, మాజీ జెడ్పిటిసి వెంకట స్వామి,వనపర్తి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



అంబర్ పేట్ డివిజన్ బాపునగర్ లో కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ శనివారం పర్యటించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా బస్తీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని, ఈ విషయాన్ని జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించినట్లు చెప్పారు. ఈ ప్రాంతంలో డ్రైనేజీ సమస్య సమస్య పునరావృతం కాకుండా నూతన కనెక్టింగ్ డ్రైనేజ్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిమ్మి, చలం, మహేష్ గంగపుత్ర, వేణు ముదిరాజ్,సంతోష్ చారి, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్మెన్ శ్రీనివాస్, బస్తీ వాసులు పాల్గొన్నారు.

*-అంబర్ పేట, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):*

## మృతుల కుటుంబాలకు పిఆర్పి ఉద్యోగ సంఘాల మద్దతు



**తూప్రాన్ ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రాష్ట్ర టీచర్స్ ఉద్యోగ సంఘాలు రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పి.ఆర్.పి.ఉపాధ్యాయుల కుటుంబాలకు మద్దతుగా నిలిచి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వేగుల సహదేవ్ పి అర్ పి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబాలకి ఎక్స్గ్రేషియా ప్రకటించాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, హెల్త్ కార్డు జారీ చేయాలని, పేస్కేల్ ఇవ్వడంపై జాప్యం చేరాదని ఉద్యోగ భద్రత వెయిటేజ్ ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగింది. రాష్ట్రంలో గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్రస్థాయిలో పి.ఆర్.పి.ఉద్యోగ సంఘాలు రాస్తారోకోలు ధర్నాలను నిర్వహిస్తామని ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలిపారు. ఇందులో రాష్ట్ర ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీధర్ రెడ్డి, భాష, రవీందర్ యాదవ్, సురేందర్, తణుకుల రమేష్, చందు, మహేందర్, రాజు, గట్టయ్య, వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం




**తూప్రాన్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న అంజిరెడ్డికి మద్దతుగా తూప్రాన్ మున్సిపల్ లోని బిజెపి నాయకులు ప్రైవేట్ సెక్టార్లలో ప్రచార పర్వంను మొదలు పెట్టారు. ఇందుకుగాను తూప్రాన్ మున్సిపల్ లోని గ్రాడ్యుయేట్ ఉద్యోగ సంఘాల వారి వద్దకు వెళ్లి బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మీ అమూల్యమైన ఓటును వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇందులో మెదక్ జిల్లా బిజెపి నాయకులు వల్దాస్ మల్లేష్ గౌడ్, రామ్మోహన్ గౌడ్, మాజీ కౌన్సిలర్ నర్సోజి, మున్సిపల్ అధ్యక్షుడు జానకిరామ్ గౌడ్, తాటి విఠల్, మహేష్ గౌడ్, సంఖ్య యాదగిరి, పర్స పోచందర్, మధుసూదన్, బిజెపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## భీంపూర్ లో సిలిండర్ లీకేజీతో మంటలు





**మద్దూర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా మద్దూర్ మండలం భీంపూర్ గ్రామంలో శుక్రవారం రాత్రి 9 గంటల సమయంలో హెచ్ పి సిలిండర్ లీకేజ్ తో మంటలు చెలరేగాయి. ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని గ్రామస్తులు తెలిపారు. అదే గ్రామానికి చెందిన అంజిలమ్మ కు ఇల్లు లేకపోవడంతో రేకులతో షెడ్డు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారు. శుక్రవారం రాత్రి అన్నం వండుతున్న సమయంలో ఒక్కసారిగా సిలిండర్ కు మంటలు చెలరేగాయి. మంటలు రావడంతో ఆమె ఇంట్లో నుండి బయటకు పరుగులు తీసింది. చుట్టుపక్కల వారు గమనించిన స్థానికులు వెంటనే మంటలు చెలరేగుతున్న సిలిండర్ ను పక్కనే ఉన్న వరి పొలంలోనికి విసిరేశారు. గృహిణి అంజిలమ్మకు చిన్నపాటి గాయాలుతో బయటపడింది. సుమారు 50 వేల ఆస్తి నష్టం జరిగినట్టు గ్రామస్తులు వెల్లడించారు. ఆమెకు వెంటనే నష్టపరిహారం, ఇందిరమ్మ ఇల్లు వెంటనే మంజూరు చేయాలని బాధితురాలు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# రక్తహీనతతో గర్భిణీ స్త్రీలు అప్రమత్తం

**ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్.స్వాతి**



హైదరాబాద్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్): రక్తహీనత అనగా శరీరంలో ఎర్ర రక్త కణాల సంఖ్య తగ్గడం, హిమోగ్లోబిన్ స్థాయిలు సాధారణం కంటే తక్కువగా ఉంటే రక్తహీనతగా పరిగణించబడుతుందని ప్రసూతి వైద్య నిపుణులు, (ప్రసూతి గది ఇంచార్జ్ డాక్టర్) డాక్టర్ స్వాతి వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని నాంపల్లి ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నాజియా నౌషీన్ సిద్దిఖా ఆధ్వర్యంలో తనతో పాటు ప్రసూతి వైద్య నిపుణులు ప్రసవ నిమిత్తం ఆసుపత్రికి సందర్శించిన గర్భిణీ స్త్రీలకు సాధారణ ప్రసవాలు చేయడానికే అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలలో 11 గ్రామ్ నుండి, 13 గ్రామ్ వరకు రక్తం ఉంటే వైద్య పరిభాషలో మైల్డ్ ఎనీమియా, ఏడు గ్రాముల నుండి తొమ్మిది గ్రాముల లోపు రక్తం ఉంటే మోడరేట్ ఎనీమియా, ఏడు గ్రాముల రక్తం ఉంటే సివిఆర్ ఎనిమియాగ పరిగణించ బడుతుందని స్పష్టంగా వివరించారు. తక్కువ రక్తం, మధ్యరకం ప్రమాదకరమైన స్థితి అని తెలిపారు. ప్రమాదకరమైన స్థితి ఉంటే ప్రసవ సమయంలో ఇబ్బందులు తప్పవని గుర్తు చేశారు. ప్రతి గర్భిణీ స్త్రీకి ప్రసవం అయ్యే సమయంలో 500 మిల్లీలీటరు రక్తస్రావం అవుతుందని తెలిపారు. రక్తహీనతతో ఉన్నవారికి ప్రసవ సమయంలో కలిగే అనర్థాలను వివరించారు. గుండె సమస్యలు రావడానికి ఆస్కారం ఉందని, మానసిక ఒత్తిడికి గురవుతారని తెలిపారు. ఎనిమిదవ నెలలోనే ప్రసవం కావడం, శిశువు ఎదుగుదల తగ్గడం వంటి పరిణామాలు జరుగుతాయని తెలిపారు. రక్తహీనత బారిన పడకుండా ఉండాలంటే పాటించవలసిన ఆరోగ్య నియమావళిని వివరించారు. మహిళలు గర్భం దాల్చిన నాటి నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి చేయించుకోవాలని గర్భిణీ స్త్రీలకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు పంపిణీ చేసే మాత్రలను సమయానుసారంగా తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. అంగన్వాడి కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న ఒకపూట సంపూర్ణ భోజనాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పోషక విలువలు కలిగిన ఆహారం తప్పనిసరి అనే విషయాన్ని విస్మరించకూడదని గుర్తు చేశారు. గర్భిణీ స్త్రీలు సాధారణ వ్యాయామం చేయాలని వెల్లడించారు. అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే ప్రసూతి వైద్య నిపుణులను సంప్రదించడం శ్రేయస్కరమని హితవు పలికారు. పైన సూచించిన ఆరోగ్య నియమావళిని పాటించి గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉంటూ, సాధారణ ప్రసవమై ఆరోగ్యకరమైన శిశువుకు జన్మనిస్తారని ఆకాంక్షించారు.

# ఎన్నికల హామీలను అమలు చేయని కాంగ్రెస్



**సింగరేణి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను 420 హామీలను అమలు చేయాలని కోరుతూ ఈనెల 20 తారీఖున హైదరాబాదులో జరుగు భారీ ప్రదర్శన బహిరంగ సభను జయప్రదం చేయాలని కారేపల్లి మండలం పేరుపల్లి ప్రాంతంలో ప్రచారం నిర్వహించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై.ప్రకాష్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 100 రోజులలోనే ప్రజలకు ఇచ్చిన అన్ని రకాల వాగ్దానాలను అమలు చేస్తానని ప్రగల్భాలు పలికిన రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం 14 నెలలు కావస్తున్న ఏ ఒక్క వాగ్దానాన్ని కూడా సంపూర్ణంగా ఇంతవరకు అమలు చేయలేదని రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందన్నారు. రైతాంగం పండించిన అన్ని రకాల పంటలకు ఎం ఎస్ పి గిట్టుబాటు ధర లేక తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని దీని మూలంగా ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మిర్చి క్వింటాలుకు 25 వేల రూపాయల గిట్టుబాటు ధర కల్పించాలని అన్ని రకాల పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని పోడు భూములన్నింటికీ పట్టాలి ఇవ్వాలని సీతారామ ప్రాజెక్ట్ సాగునీళ్లను ఏజెన్సీ ప్రాంత మండలాలకు అందించాలని రైతు భరోసా రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయాలని పోడు భూములన్నిటికీ పట్టాలు ఇవ్వాలని కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కౌలు రైతులకు రైతాంగానికి ఎకరానికి 15 వేల రూపాయలు అందించాలని జ్యోతి పథకం ద్వారా మహిళలకు 12 వేల రూపాయలు ఆటో కార్మికులకు నెలకు 15 వేల రూపాయలు పెంచి ఇస్తానని చెప్పిన అన్ని రకాల పెన్షన్లను హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంగం ఏఐకేఎంఎస్ మండల నాయకులు అలం చంద్రయ్య గురవయ్య లక్ష్మీనారాయణ రాంబాబు బాటయ్య చంటి రామ్మూర్తి నాగేశ్వరరావు కోటయ్య వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లోనూ ఉపాధి హామీని అమలు చేయాలి


- 200 రోజుల పని దినాలు, రోజుకు 800 కూలి ఇవ్వాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యాదగిరి




**మోత్కూరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలో భాగంగా అన్ని మున్సిపాలిటీ లో ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించి అమలు చేసి పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ మోత్కూరు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని సుందరయ్య కాలనీలో ఇంటింటికి తిరిగి వాళ్ల సమస్యలను తెలుసుకొని వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాన్ని నమోదు చేశామన్నారు. చిన్న చిన్న పట్టణాలను మున్సిపాలిటీ లుగా ప్రకటించడం వల్ల అనేకమంది వ్యవసాయ కూలీలకు,పేదలకు సరైన పనులు లేక అనేక ఇబ్బందులు పడుతూ, అర్ధాకలితో జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వము పట్టణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పనులను బంద్ చేసి పేదలని ఇబ్బంది పెడుతున్నదని మేము అధికారంలోకి వస్తే అన్ని మున్సిపాలిటీలను జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభిస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వము అధికారం చేపట్టి సంవత్సరము గడిచినా ఎందుకు గుర్తు రావడం లేదని ప్రశ్నించారు. వ్యవసాయ పనుల సందర్భంగా పట్టణానికి సంబంధించిన పేదలు మండలంలోని వివిధ గ్రామాలకు పోయి వ్యవసాయ పనులు చేసి తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని, గ్రామాల్లో వ్యవసాయ పనులు అయిపోయిన తర్వాత పట్టణాల్లో పనులు లేక కుటుంబాలను పోషించుకునే స్తోమత లేక, ఇంటి అద్దెలు చెల్లించక విద్య,వైద్యం విషయంలో కూడా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. పట్టణాలలో కచ్చితంగా జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తమ బడ్జెట్లో రూ.2.5 లక్షల కోట్లు ఉపాధి హామీకి కేటాయించాలని, సం.రానికి 200 రోజుల పని దినాలు కల్పించాలని, కనీస కూలీ రోజుకు రూ.800 లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు కందుకూరు నర్సింహ, పట్టణ కమిటీ సభ్యులు గుండు లక్ష్మి, తీగల్ల సావిత్రి, ఎస్.శోభ, ఎండి.తహరా తదితరులు పాల్గొన్నారు.

# బాపులపాడులో ఆలపాటి విస్తృత ప్రచారం





**గన్నవరం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల గ్రాడ్యుయేట్ ఎం.ఎల్.సి. ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీచేస్తున్న ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు మద్దతుగా బాపులపాడు మండలంలో టిడిపి నాయకులు ప్రచారాన్ని ఉధృతం చేశారు. శనివారం వీరవల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వీరవల్లి, రంగన్నగూడెం, కోడూరుపాడు, బండారుగూడెం, ఎ. సీతారాంపురం గ్రామాలకు సంబంధించిన ఉపాధ్యాయులను వారికి జరిగిన క్లస్టర్ మీటింగ్ అనంతరం గన్నవరం నియోజక వర్గ పోల్ మేనేజ్ మెంట్ కోఆర్డినేటర్, నాగార్జునసాగర్ ఎడమ కాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్, ఎం.ఎల్.సి. ఎన్నికల క్లస్టర్ ఇన్చార్జి మందాడి రవీంద్ర, కోడూరుపాడు మాజీ సర్పంచ్ ఆర్నేపల్లి సూరిబాబు తదితరులు ఆలపాటికి మద్దతుగా కరపత్రాలను అందజేసి మొదటి ప్రాధాన్యతా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క సమస్య పరిష్కారం అవుతుందని, గ్రాడ్యుయేట్ సమస్యలను, ఉపాధ్యాయుల సమస్యలను, యువత ఆశలను ఒక విద్యావేత్తగా శాసనమండలిలో కూటమి అభ్యర్థి ఆలపాటి వినిపిస్తారని అన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వైసిపి, చీకటి పాలనను తరిమికొట్టి కూటమి ప్రభుత్వాన్ని గెలిపించిన విధంగానే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా కూటమి అభ్యర్థికి పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమా వరప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం విద్యారంగ పటిష్టతకు కృషి చేస్తుందని, ఈ తొమ్మిది నెలల కాలంలోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేసి ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి 100 కోట్లు విడుదల చేసిందని అన్నారు. ఆలపాటికి ఓటు వేయటం ద్వారా శాసన మండలిలో ఒక విద్యావేత్తను గెలిపించి వన్నె తేవాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు భీమవరపు పాండురంగారావు, లంకా అజయకుమార్, ఈలప్రోలు నళినీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**కారేపల్లి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంతోష్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బంజారా గిరిజన నాయకులు సంతు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంజారా గిరిజనుల అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంజారా నాయకులు మాలోత్ హెమ్లు నాయక్, బి.సుబ్బారావు, బానోతు రాములు నాయక్, కేలోత్, రాములు నాయక్, బానోత్ శంకర్, బానోత్ బాలు నాయక్, బానోత్ దేవుసింగ్, బుక్య రామకోటి, భూక్యా శంకర్, ఇస్లావత్ రత్నా నాయక్, లకావత్ హేమల నాయక్, అజ్మీరా వీరు నాయక్, బానోత్ సుబ్బారావు, మాలోత్ శ్రీనివాసరావు, రాంబాబు, కిషన్ కేలోత్, రవి నాయక్, అజ్మీరా నాగేష్, కిషోర్, మాలోత్,దేవ్ సింగ్, గాంధీ, బానోత్ లక్ష్మణ్ నాయక్, దంజి లాల్, అజ్మీరా చందర్ తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప విజన్ ఉన్న నాయకుడు కేసీఆర్



**పహాడీషరీఫ్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** మాజీ సీఎం కేసీఆర్ బర్త్ డే సందర్భంగా జల్పల్లి మున్సిపాలిటీ పరిధిలో బిఆర్ఎస్ శ్రేణులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే సబితా రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లెల గూడా ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా రెడ్డి జల్పల్లి టిఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ హరితహారం ప్రవేశపెట్టి మొక్కలు నాటేందుకు ప్రాధాన్యం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఆయన కృషి వల్లే నేడు రాష్ట్రంలో పచ్చదనంతో విరాజిల్లుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హరితహారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. రోడ్లకు ఇరువైపులా ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ నెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజి కౌన్సిలర్లు షేక్ అప్జల్, పల్లపు శంకర్, టిఆర్ఎస్ నాయకులు యంజాల జనార్ధన్, షర్పుద్దీన్ హామెద్, యంజాల అర్జున్, ఆరిఫ్ అలీ, మారుతి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి లారీ ఓనర్స్ అసోసియేషన్ సాయం

**జగ్గంపేట, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** జగ్గంపేట మండలం గుర్రంపాలెం గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ నాగులపల్లి రామాంజి ఇటీవలే అనారోగ్య కారణాలతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న జగ్గంపేట లారీ ఓనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు మారిశెట్టి రాధాకృష్ణ, ప్రెసిడెంట్ దవులూరి ఈశ్వరరావు ఆధ్వర్యంలో 53 వేల రూపాయలు, రామాంజి కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగా రాధా మాట్లాడుతూ లారీ డ్రైవర్ గా జీవనం సాగిస్తూ ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన కుటుంబానికి కొంత మొత్తం సహాయం చేయాలని అసోసియేషన్ సభ్యులందరికీ తెలియజేయడంతో వారందరూ సహకారంతో శనివారం వారి కుటుంబానికి 53 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాంబాబు,ఎం.కె.వి.వర్మ, సుంకర శ్రీను, గండి చక్రి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**మోత్కూరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** అనాజిపురం గ్రామానికి చెందిన చుక్క బిక్షపతి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ డా.కోకభిక్షం శనివారం బిక్షపతి భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీ యాదయ్య, వెంకటయ్య, నాయకులు కొల్లు శంకర్, సత్యనారాయణ, రమేష్, శేఖర్ రెడ్డి, బర్రె శంకర్ తదితరులు ఉన్నారు.



బషీరాబాద్ మండల ఇన్చార్జి విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించబోతున్న జి.హెచ్.ఎం. రాములుకు బషీరాబాద్ మండల టీ.ఎస్.యు.టి.ఎఫ్ ఉపాధ్యాయుల సంఘం బషీరాబాద్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రవికుమార్ సుగంధి, వెంకటప్ప ఉపాధ్యాయుల సంఘం తరఫునుండి శుభాకాంక్షలు తెలిపారు.

*–తాండూరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):*

## నందీహిల్స్ కాలనీలో తీరిన మంచినీటి సమస్య

### ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాలనీ వాసులు



**బాలాపూర్. ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** మీర్పేట్ కార్పొరేషన్ నంది హిల్స్ కాలనీలో నెలకొన్న మంచినీటి సమస్య నివారణకై నాలుగు కోట్ల నిధులతో 20 కేఎల్ కెపాసిటీతో నిర్మించిన వాటర్ ట్యాంక్ పనులు రెండు నెలల క్రితం పూర్తి కావడంతో నంది హిల్స్ లోని కాలనీలకు డే బై డే వాటర్ అందించాలంటూ మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా రెడ్డి సంబంధిత అధికారులకు ఆదేశించారు. అందులో భాగంగా శనివారం నుండి రోజు విడిచి రోజు మంచినీటి సరఫరా ప్రారంభం జరగడంతో కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. వేసవి కాలంలో నీటి సమస్య తీర్చిన ఎమ్మెల్యేకు 9వ డివిజన్ బిఆర్ఎస్ ఇంచార్జీ రామిడి నర్సిరెడ్డి, కాలనీవాసులు ధన్యవాదాలు తెలిపారు.

## ఉప్పల్ శిల్పారామంలో కూచిపూడి నృత్య ప్రదర్శన



**ఉప్పల్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారాంతపు సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం నృత్య సంపద, నాట్యం సంస్థ గురువులు తొగర్చేడు వరుణ్ శర్మ, సురేఖ సాయి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శన అలరించింది. మూషిక వాహన, ఝమ్ ఝమ్ తనను, మరకత మణిమయ, మహేశ్వరి, భామాకలాపం, దేవ దేవం, బ్రహ్మాంజలి, ఐయిగిరి నందిని, ముద్దుగారే, గణనాయక, అదివో అల్లదిగో, రామాయణ శబ్దం, నమశ్శివాయతేయ్, లలిత హారతి, గరుడ గమన అంశాలను కళాకారులూ ప్రజ్వల, అక్షర, శంకర, ప్రీతీ, నవనీత, అమృత శ్రీ రమ్య, శ్రీనిధి, అధ్యశ్రీ, నివాసిని, మణిదీపిక, హంసిని, మోక్ష, సాయి ఇషిక , సహస్ర మొదలైనవారు ప్రదర్శించారు. రచయిత పి ఎన్ మూర్తి, నాట్య గురువులు రమణిసిద్ధి ముఖ్య అతిధులుగా విచ్చేసి కళాకారులను అభినందించారు.

## ఎర్రమల్లు వాగులో గుర్తు తెలియని మృతదేహం



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఎర్రమల్లు వాగులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైంది. ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుంటిగూడ గ్రామ సమీపంలో ఎర్రమల్లు వాగులో గుర్తుతెలియని మృతదేహము నీటిపై తేలాయాడుతు కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందివ్వడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి నీటి నుంచి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు సుమారు 40 నుంచి 45 సంవత్సరాల వయసు ఉంటాడని అంచనా వేస్తున్నారు. ఇతని వంటిపై తెల్లబనీను ఉన్నట్లు వారు తెలిపారు. మృతుడి ఆచూకీ తెలిసిన వారు ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ కు సమాచారం అందివ్వాల్సిందిగా కోరారు. మృతుడి ఆచూకీ సమాచారాన్ని అందించిన వారికి వ్యక్తిగత తగిన ప్రోత్సాహక బహుమతి అందించబడునని ఘట్కేసర్ సిఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సమాచారం అందించవలసిన సెల్ నెంబర్లు ,ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సెల్ నెంబర్లు 8712662178, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సెల్ నంబర్ 8712662184, ఘట్కేసర్ పోలీస్ స్టేషన్ సెల్ నెంబర్ 87 1266 2705.

## బెల్లంకొండలో పోషణ భి పడాయి భి కార్యక్రమం



**బెల్లంకొండ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శనివారం మండలంలోని అంగన్వాడి కార్యకర్తలకు పోషణ అభి పడాయి భి శిక్షణ తరగతులను నిర్వహించారు. మూడు రోజుల నుంచి శిక్షణ తరగతులు నిర్వహించారు. 1వ రోజు ప్రీస్కూల్ 2వ రోజు పౌష్టికాహారం 3రోజు 0–6 సంవత్సరాల వికలాంగుల గురించి ఇవ్వవలసిన ప్రాధాన్యత పోషక సౌకర్యాల గురించి సూపర్వైజర్లు వి.ప్రమీళ, ఎం.వనజ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కెసిఆర్ అడుగుజాడల్లో రేవంత్ పాలన

### విద్యా శాఖకు మంత్రిని నియమించాలి

### పి డి ఎస్ యు నాయకుల డిమాండ్




**నారాయణపేట, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** విద్యాశాఖకు మంత్రి ఏడి.విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించలని పిడిఎస్ యు జిల్లా అధ్యక్షుడు ఎస్.సాయికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలోనీ చిట్టెం నర్సిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పిడిఎస్ యు ఆధ్వర్యంలో క్లాస్ టు క్లాస్ ప్రచారం నిర్వహించి కళాశాల ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర కాలం గడుస్తున్నప్పటికీ విద్యారంగానికి కనీసం మంత్రిని నియమించకుండా జాప్యం చేస్తూ విద్యారంగాన్ని గాలికి వదిలేశారని, కేసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి పాలన కొనసాగిస్తున్నాడని విమర్శించారు. రాష్ట్రంలో విద్యారంగం పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయిందని ఎటువంటి పట్టింపులు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నామమాత్రంగా వ్యవహరిస్తూ చేతులు దులుపుకుంటుందని ఆరోపించారు. ఒకపక్క గురుకుల విద్యాలయాల్లో ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు మరణిస్తుంటే మరోపక్క ప్రభుత్వ విద్యాసంస్థలన్నింటిలో అర కొర సౌకర్యాలు, అధ్యాపకుల లేమి, మంచినీరు సమస్య, సరిపోనీ తరగతి గదులు, శిధిలావస్థలో బిల్డింగులు, అద్దె భవనాల్లో విద్యాసంస్థల నిర్వహణ లాంటి లోపాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు సంక్షోభంలో కూరుకు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి అంతా కారణాలు రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రి లేకపోవడంతో విద్యా వ్యవస్థపై సుదీర్ఘంగా చర్చించే అవకాశం లేనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించి, వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో విచారంగానికి 30% నిధులు కేటాయించాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విద్యార్థులంతా రోడ్లమీదకి రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు జిల్లా ఉపాధ్యక్షుడు గౌస్, కళాశాల అధ్యక్షులు వెంకటేష్, కార్యదర్శి సురేష్, జిల్లా నాయకులు సాగర్, కళాశాల నాయకులు శంకర్, అనిత, అది, శ్రీనివాస్, నరేష్, ఆకాష్, నందిని, అంజలి,మహేశ్వరీ, శృతి, లావణ్య, అరుణ, నరేందర్, తో పాటు మిగిత నాయకులు పాల్గొన్నారు.

# ఫకీర్ టెక్కాలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఫకీర్ టేక్య తండాలో సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని ఫకీర్ తెగ తండాలో శనివారం బంజారా నాయకులు ఘనంగా సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ వి బ్లాక్ అధ్యక్షుడు వేముల మహేష్ గౌడ్ హాజరై బంజారాల ఆరాధ్య దైవం, బాలబ్రహ్మచారి, తపస్విసద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. శ్రీ శ్రీ శ్రీ జగదాంబ దేవి సహిత శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయం లో మహా భోగ్ భండార్ ఘనంగా నిర్వహించి శ్రీ శ్రీశ్రీ జగదాంబ దేవి సహిత శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ లను దర్శించుకొని, ముందుగా బంజారా సమాజానికి సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సద్గురు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఒక భారతీయ సామాజిక మతసంస్కర్త అని అన్నారు. బంజారా సమాజం ఆధ్యాత్మిక గురువుగా గౌరవించ బడిందన్నారు. ఈ సమస్త జీవకోటికి మాతృ రూపం తల్లిగా వెలసిన అమ్మ భవాని ని అమ్మగా పూజించాలని, కానీ ఫలితం ఆశించొద్దని ఆయన బంజారాలకు బోధించారని తెలిపారు. అహింస పాపమని, మత్తు, ధూమపానం శాపమని హితవు పలికి, బంజారా జాతిని సన్మార్గంలో నడిపి బంజారా జాతికి ఆదర్శ పురుషుడు అయ్యారని అన్నారు. ఈ సందర్భంగా తండా నాయకులు మహేష్ గౌడ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నానావత్ రూప్ సింగ్ నాయక్, తండా నాయకుడు వడ్త్యా రాజు నాయక్, కార్ బారి నానావత్ హుస్సేన్ నాయక్, ఆలయ పూజారి రామావత్ సింగ్ నాయక్, మేడ్చల్ నియోజకవర్గం ఎస్టి సెల్ అధ్యక్షులు నానావత్ సురేష్ నాయక్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి నానావత్ శివాజీ నాయక్, మాజీ వార్డు సభ్యులు వడ్త్యా చాంది, రామావత్ రాణి,నాయకులు వడ్త్యా జగన్ నాయక్, నానావత్ అశోక్ నాయక్,బానోత్ దేవేందర్ నాయక్, వడ్త్యా సురేష్ నాయక్, మాలోత్ సురేష్ నాయక్,నానావత్ కిషోర్ నాయక్, బానోత్ శివరాజ్ నాయక్, వడ్త్యా చిట్టీ బాబు నాయక్, రామావత్ హీరు నాయక్, మాలోత్ సురేష్ నాయక్,బానోత్ కార్తీక్ నాయక్, గ్రామ పెద్దలు,మహిళలు,తండా యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు పరచాలి

- జేఏసీ నిర్వహించిన నిరసనలో పాల్గొన్న బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్




**ఉప్పల్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఆటో కార్మిక సంఘాల జేఏసీ నిర్వహించిన రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో బి ఆర్ టి యు రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిహెచ్ శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గం నుండి ర్యాలీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలవుతున్న ఆటో కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యల పైన అనేకమార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్రభుత్వ స్పందించకపోవడం అనేకమార్లు మెమొరాండాలు సమర్పించినప్పటికీ స్పందించక పోవడంతో ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పేర్కొన్నారు. ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తానని ఇవ్వలేదని,రవాణా కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ఎన్నికల హామీ ఇచ్చి అమలు పరచలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయలేదని అక్రమంగా ఓలా ఉబర్ రాపిడో కంపెనీలు టూవీలర్ బైక్ లకు అనుమతి ఇచ్చి ఆటో కార్మికులను నష్టపరుస్తుందని వెల్లడించారు. వాటిని వెంటనే నిషేధించి నగరంలో మూసివేసిన పర్మిట్లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వేముల మారయ్య, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు పోలే నిరంజన్, రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ యాదవ్ తదితరులతో పాటు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎంఏ.జలీల్ పాషా బంజారాల జీవన విధానానికి, అస్తిత్వానికి, సంస్కృతి, సాంప్రదాయాలకు ఆటంకాలు కల్పించిన ఆంగ్లేయుల పాలనపై వ్యతిరేకంగా పోరాటం చేసిన మహనీయుడు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం ఉప్పల్ వెలుగు గుట్ట లో ధర్మేంద్ర నాయక్ ధనావత్ బాలు నాయక్ గణేష్ నాయక్ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజు ప్రవీణ్ అంజయ్య మల్లేష్ తోపాటు బంజారా ప్రతినిధులు పాల్గొన్నారు.

*–హబ్సిగూడ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):*

## ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం


### ప్రధాన అధ్యాపకులు ఏ.అనిల



**తాండూరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరించే ప్రక్రియ కొనసాగుతుందని ప్రధాన అధ్యాపకులు ఏ. అనిల వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ వరకు ఆరో తరగతి ప్రవేశాలకు ఆన్లైన్ పద్ధతి ద్వారా దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు నేరుగా ఆదర్శ పాఠశాల, కళాశాలకు చేరుకుని తనను సంప్రదించి, దరఖాస్తు చేసుకునే వెసులుబాటు సైతం కల్పించడం జరిగిందని పేర్కొన్నారు. ఆరవ తరగతి ప్రవేశాలకు దరఖాస్తులతో పాటు 7, 8, 9, 10 వ తరగతులలో ఖాళీలైనా స్థానాల భర్తీ కోసం దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఆదర్శ ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ప్రావీణ్యం కలిగిన అధ్యాపకులతో, ఉపాధ్యాయులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించడం జరుగుతుందని స్పష్టం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. కంప్యూటర్ విద్య, ప్రయోగశాల, గ్రంథాలయం, వృత్తి విద్య అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటివరకు 28 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వంద మంది విద్యార్థుల ప్రవేశాలకు దరఖాస్తులు కోరడమైందని వెల్లడించారు.

## బషీరాబాద్ లో సేవాలాల్ జయంతి వేడుకలు

### హాజరైన ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** సొసైటీ మాజీ వైస్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్ ఆధ్వర్యంలో బషీరాబాద్ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి హాజరై జయంతి వేడుకలలో పాల్గొని శ్రీ సేవాలాల్ జయంతి మహారాజ్ విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ శ్రీ సేవాలాల్ గిరిజనుల అభ్యున్నతికి ఎంతో కృషి చేశారని, వారి సేవలను కొనియాడారు. వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాము నాయక్ బషీరాబాద్ లో నూతన బంజారా భవన్ నిర్మించాలని ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డికి కోరగా ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి సానుకూలంగా స్పందించి నూతన బంజారా భవన్ నిర్మించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. దీంతో మండల గిరిజనులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, వైస్ చైర్మన్ చందర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి ధారాసింగ్, తహసీల్దార్ వై.వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిద్దు, పవన్ ఠాగూర్, నరేష్ చౌహాన్, నర్సింలు, రియాజ్, సతీష్, శ్రీకాంత్, గిరిజనులు పాల్గొన్నారు.

# ఫరూాక్ నగర్ ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవం

- లక్ష రూపాయల విరాళం ప్రకటించిన విశ్వహిందూ పరిషత్ నాయకులు బండారి రమేష్






**షాద్ నగర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన ఫరూక్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పిఎస్ శైలజ అధ్యక్షత వహించగా, మండల విద్యాధికారి మనోహర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి, తెలంగాణ మలిదశ ఉద్యమంలో పాల్గొన్న సీనియర్ నేత నాగిళ్ల గోపాల్ గుప్త మాట్లాడుతూ ఏ కార్యక్రమం చేపట్టినా స్థానికులను కలుపుకొని చేసినట్లయితే పాఠశాలకు ఆర్థిక వనరులు చేకూరుతాయని అధ్యాపక బృందానికి సూచన ఇచ్చారు. కార్యక్రమంలో గౌరవ అతిథులుగా పాల్గొన్న విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకులు బండారి రమేష్ మాట్లాడుతూ నేను చదువుకున్న ఈ పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థికంగా ఆదుకుంటానని హామీ ఇస్తూ లక్ష రూపాయల విరాళాన్ని ప్రకటించారు. అలాగే పూర్వ విద్యార్థులు, నాగిళ్ల భవాని ప్రసాద్ 51 వేలు, రసమల్ల గూడెం మాజీ సర్పంచ్ రంగయ్య విద్యార్థుల కోసం ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్ ఇస్తానని హామీ ఇచ్చారు. ప్రముఖ న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి టెన్త్ లో స్కూల్ ఫస్ట్ వచ్చినటువంటి బాలికలలో ఒకరికి బాలురలో ఒకరికి ఐదు వేల చొప్పున గిఫ్ట్ ఇస్తానని హామీ ఇచ్చారు. అబ్దుల్ రబ్బాని మాట్లాడుతూ స్టేజ్ పైన షెడ్డును నిర్మిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం ఇదోదికంగా విరాళాలు ప్రకటించడం హర్షనియమని దాతలను కొనియాడారు. ఇలాంటి పెద్దలను విద్యార్థినీ, విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, విద్యార్థులు విద్యతోపాటు ఉత్తమ క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, దేశభక్తిని అలవర్చుకోవాలని, తల్లిదండ్రులు గురువుల పట్ల కృతజ్ఞతగా ఉండాలని వెంకన్న బాబు మాటలతో పాటలతో విద్యార్థులకు వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సాయి ప్రసాద్ రెడ్డి, పాఠశాల అధ్యాపక బృందం, పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్న వార్షికోత్సవ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది. విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు సభికులను అలరించాయి. వివిధ క్రీడలలో, సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని, గెలుపొందిన విజేతలకు అతిథుల ద్వారా బహుమతి ప్రధానం చేయించారు. మహమ్మద్ ఇబ్రహీం విజేతలకు బహుమతులను స్పాన్సర్ చేశారు. కార్యక్రమానికి సౌండ్ సిస్టంను పూర్వ విద్యార్థి అయిన అశోక్ చక్రవర్తి ఏర్పాటు చేశారు. అత్యంత వైభవోపేతంగా జరిగిన ఫరూఖ్ నగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన అతిధులకు, ఆహ్వానితులకు ఫిజిక్స్ ఉపాధ్యాయుడు రాజశేఖర్ రెడ్డి వందన సమర్పణ గావించారు.

# బిక్కేరు వాగులోకి గోదావరి జలాలను తీసుకొచ్చిన ఎమ్మెల్యే



**మోత్కూరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** మోత్కూర్ బిక్కేరు వాగులోకి వచ్చిన గోదావరి జలాలు శాసనసభ్యులు మందుల సామెల్ కృషితో నీళ్లతో ప్రవహిస్తున్నది. ఈ సందర్భంగా వాగుకు ఇరువైపుల రైతులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎమ్మెల్యే మందుల సామేలు చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగొని రామచంద్ర గౌడ్ మాట్లాడుతూ మండు వేసవిలో రైతుల కష్టాలు తెలిసి ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి,రోడ్డు భవనాల శాఖ మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్,విప్ బీర్ల ఐలయ్య ఆదేశాలతో ఎంతోకృషి చేసి పట్టుపట్టి పంటలకు గోదావరి జిల్లాల తెచ్చి మరో భగీరధునిగా ఎమ్మెల్యే మందుల సామెలు రైతుల గుండెల్లో నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,బయ్యని రాజు, మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సుంకిషల అనిల్,గుండు శ్రీను,అన్నేపు నరసింహ,పల్లపు సమ్మయ్య,మెంట నరసింహ,పల్లె భిక్షం, కోమటి జనార్ధన్,బందేల రవి,సోమలింగం చారి, కూరెళ్ళ ఫకీర్,పల్లపు శ్రీరామ్,మచ్చగిరి,సుదగాని కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి మున్నూరు కాపు సంఘం సాయం



**అశ్వారావుపేట, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధిత కుటుంబానికి మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పట్టణంలోని చిన్నంశెట్టి బజారుకు చెందిన మన్యం శివ ఓ శుభకార్యానికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో ఏపీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వీరిది నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులకు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో అశ్వారావుపేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కురిశెట్టి నాగబాబు నాయుడుని ఆశ్రయించగా మన అశ్వారావుపేట, మున్నూరు కాపు సంఘం వాట్సప్ గ్రూపుల ద్వారా విరాళాలను సేకరించి రూ.50 వేల రూపాయలను శనివారం బాధిత కుటుంబం ఇంటికి వెళ్లి అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార పరపతి సంఘం అధ్యక్షులు చిన్నం శెట్టి సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు తిరుమల శెట్టి అప్పారావు, పసుపులేటి రామస్వామి నాయుడు, కట్టా శ్రీనివాసరావు, యూత్ అధ్యక్షులు చిక్కం గోపాలకృష్ణ, మట్లకుంట కామేష్, కర్నాటి నాగేశ్వరరావు, తిరునాటి సంజయ్, ఉపేందర్ రావు రఘురాం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మ బిక్షం ఆశయాలను కొనసాగిస్తాం: పోలేపాక



**వలిగొండ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో కామ్రేడ్. బొమ్మగాని ధర్మ బిక్షం 103 వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య అనంతరం మాట్లాడుతూ అప్పటి నైజాం రాచరిక వ్యవస్థ పై తిరుగుబాటు చేసిన గొప్ప మహాయోధుడు, పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజాం నవాబును ఎదిరించిన వీర యోధులు ఆ రోజుల్లో ఆర్య సమాజంతో పాటు 1940 విద్యార్థుల సమస్యలు పాస్టర్ల సమస్యలు, దున్నేవాడికి భూమి అన్నట్లుగా గీసే వాడిదే చెట్టు అనే నినాదం కూడా ఇచ్చాడు. అనేక ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య పరచి రాచరిక వ్యవస్థను కూలదొయ్యడంలో ప్రముఖమైన నాయకులని అన్నారు. అప్పటి నైజాం రాచరిక వ్యవస్థపై ప్రజలను చైతన్య పరచి తిరుగుబాటు చేశారు. పీడిత ప్రజల విముక్తికై తెలంగాణ సాయుధ పోరాటాన్ని కొనసాగించి ఆనాటి నైజాం నవాబును ఎదిరించిన వీర యోధుడు కామ్రేడ్ ధర్మ బిక్షం అని అన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నాయకులుగా ప్రజలకు అనేకమైన సేవలు అందించరాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్,మచ్చ లక్ష్మీనారాయణ, బొడిగ సుదర్శన్, పారుపల్లి నరసింహ, చొప్పరి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నేత వెలిచాల



**కరీంనగర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** కరీంనగర్ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెలిచాల రాజేందర్ రావు, రాజకీయ విశారదుడు వెలిచాల జగపతిరావు వారసుడిగా, ఆయన చూపిన మార్గంలో ప్రజాసేవ చేస్తూ ముందుకు సాగుతున్నారు. వెలిచాల జగపతిరావు, కరీంనగర్ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన నాయకుడు. ఆయన ప్రజా సమస్యలపై అపారమైన అవగాహనతో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లేందుకు పనిచేశారు. ఈ రాజకీయ వారసత్వాన్ని కొనసాగించేందుకు రాజేందర్ రావు కూడా కృషి చేస్తూ, వివిధ హోదాల్లో సేవలందించారు. వెలిచాల రాజేందర్ రావు కాంగ్రెస్ పార్టీలో కీలక నేతగా ఎదిగి, 2024లో కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరఫున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేశారు. ఆయనకు పార్టీ అధిష్ఠానం నమ్మకం ఉంచి అవకాశం ఇచ్చింది. అయితే, పార్టీ అంతర్గత విభేదాలు, గ్రూపు రాజకీయాలు ఎన్నికల ఫలితంపై ప్రభావం చూపడంతో విజయం సాధించలేక పోయారు. ఓటమి అనంతరం కూడా రాజేందర్ రావు పార్టీకి అంకితభావంతో కొనసాగుతానని ప్రకటించడం, ఆయన నాయకత్వ గుణాలకు నిదర్శనం. కానీ, ఎన్నికల అనంతరం ఆయనకు తగిన గుర్తింపు లభించకపోవడం, నామినేటెడ్ పదవి కోసం ఎదురు చూడాల్సి రావడం, ఆయనలో కొంత అసంతృప్తిని కలిగించిందని సమాచారం. 2024 ఎన్నికల్లో ఓటమి అనంతరం, పార్టీ ఆయనకు నామినేటెడ్ పదవి ఇస్తుందని ఆశించినా, ఇప్పటివరకు ఎలాంటి అవకాశం రాలేదు. ప్రస్తుతం జరుగుతున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఆయనకు తగిన ప్రాధాన్యత దక్కడం లేదని అభిమానులు కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెలిచాల రాజేందర్ రావు తన సహనంతో, నిబద్ధతతో, పార్టీలో కొనసాగుతూ ప్రజాసేవ చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో ఎప్పుడూ ఊహించని మార్పులు ఉంటాయి. ఆయన చూపిస్తున్న విధేయత, పట్టుదల, ప్రజాసేవ పట్ల నిబద్ధత, భవిష్యత్తులో ఆయనకు మరిన్ని అవకాశాలను తెచ్చిపెట్టే అవకాశం ఉంది. వెలిచాల జగపతిరావు రాజకీయ వారసుడిగా ప్రజాసేవలో నిలదొక్కుకోవాలని, పార్టీ అతనికి తగిన గౌరవం ఇవ్వాలని అనేక మంది ఆశిస్తున్నారు. పార్టీ అధిష్టానం భవిష్యత్తులో ఆయన సేవలను గుర్తించి, సరైన హోదా అందిస్తుందా? లేదా? అనేది రాజకీయ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చగా మారింది. రాజకీయాల్లో విజయం, ఓటమి సహజం. వెలిచాల రాజేందర్ రావు ఇప్పుడు తన పట్టుదల, ప్రజా సేవపై అంకితభావంతో, మళ్లీ తన స్థానం పెంచుకునే దిశగా ముందుకు సాగుతున్నారు. పార్టీ భవిష్యత్తులో ఆయనకు సరైన గుర్తింపు ఇస్తే, కాంగ్రెస్ పార్టీకి ఆయన నుంచి మరింత మద్దతు లభించే అవకాశం ఉంటుంది. రాజకీయ అనుభవం, ప్రజా సమస్యలపై అవగాహన ఉన్న నాయకుల్ని గుర్తించి, పార్టీ ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. భవిష్యత్తులో వెలిచాల రాజేందర్ రావు మళ్లీ ప్రజల్లోకి వెళ్లి, రాజకీయంగా మరింత బలంగా ఎదుగుతారని అభిమానులు కోరుకుంటున్నారు.

# సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి



**వలిగొండ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బీబీనగర్ మండలం, గుర్రాల దండి గ్రామంలో శనివారం జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ హాజరై ఆయనకు ఘన నివాళులర్పించారు. అనంతరం జయంతి ఉత్సవాలలో సేవాలాల్ మహారాజును కొనియాడారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు జానకి రెడ్డి, సేవాలాల్ ప్రముఖ సేవకుడు బంజారా నాయకుడు ధరావత్ చంద్రభాను నాయక్ సంత సేవాలాల్ మందిరంలో సేవాలాల్ బంజారా సమాజానికి అందించిన ఆర్తిని అందిపుచ్చుకొని ముందుకు సాగుతామని మాట్లాడినారు. సేవాలాల్ ఘన కీర్తిని నిరంతరం రాబోయే తరాలకు అందిస్తామని చెప్పినారు. ఈ సందర్భంగా బంజారా నాయకులు బంజారా మహిళలు సంత సేవాలాల్ మందిరం వద్ద పెద్ద ఎత్తున పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అనంతపురం జిల్లా, గుత్తి మండంలోని సేవాఘడ్‌లో తేదీ 15 ఫిబ్రవరి 1739న బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ రాంజీ నాయక్ తండాలో, తండ్రి భీమా నాయక్, తల్లి ధర్మనీ మాతలకు జన్మించారు. నేటికీ 284 సంవత్సరాల సందర్భంగా దేశవ్యాప్తంగా బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జయంతి ఉత్సవాలు జరుపుతున్నారు. సంత్ సేవాలాల్ పుట్టి తెలివి వస్తున్న క్రమంలోనే, సమాజంలోని రుగ్మతలను పరిశీలనగా చూస్తూ, వాటి పరిష్కారం కోసం ఆలోచనలు పెంచుకున్నాడు. ఒకచోట స్థిరనివాసం లేని పరిస్థితిని నాడు బంజారా సమాజం దేశవ్యాప్తంగా ఎదుర్కొన్నది. నాటి రాజుల యుద్ధాలలో యుద్ధ సామాగ్రిని తరలించే బానిసలుగా అనుభవిస్తున్న బాధలను చూసి సంతు సేవాలాల్ చెల్లించిపోయాడు. ధూమపానం మత్తు పదార్థాల వాడకంతో తండాలు తల్లడిల్లుతున్న అవస్థను చూసి దానిని రూపుమాపాలని, అందుకు బంజారాలను అనేక విధాలుగా చైతన్యం చేసే కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాడు. దీంతో దేశవ్యాప్తంగా బంజారా సమాజం బయటి సమాజమంతా కూడా సంతు సేవాలాల్ సుగుణాలను గమనించి బంజారా సమాజమంతా ఆయనను అనుసరిస్తూ ప్రతి ఏడు తమ మార్గదర్శిని మననం చేసుకుంటున్నారు. బంజారా సమాజంలో చైతన్యం కల్పించిన మహోన్నత మానవతా మూర్తికి నేడు 286వ జయంతిని అత్యంత భక్తిశ్రద్ధలతో బంజారా సమాజం జరుపుకుంటున్నది. మహోన్నత మానవతామూర్తి సంతు సేవాలాల్ బోధనలు సమాజానికి అవసరమని సందర్భంగా పాల్గొన్న వారంతా అభిప్రాయపడ్డారు.

# బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ జయంతి వేడుకలు



**బాలాపూర్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** అఖిల భారత బంజార సేవా సంఘం ఆధ్వర్యంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ సేవాలాల్ బంజార భవన్ లో, కార్పొరేషన్ 15వ డివిజన్ మిథిలా నగర్ లక్ష్మీ నరసింహ కాలనీ లో మాజీ మేయర్ దుర్గా దీప్ లాల్ చౌహాన్ ఆధ్వర్యంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ బంజార భవన్ జరిగిన సేవాలాల్ జయంతి వేడుకలు మాజీమంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారా ఆరాధ్య దైవం అని అన్నారు. బంజారాల అభ్యున్నతికి సేవాలాల్ మహారాజ్ ఎనలేని కృషి చేశారని సేవాలాల్ మార్గం అందరికీ అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, మాజీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు ఇంద్రావతి రవి నాయక్, లీల రవి నాయక్, అనిల్ కుమార్ యాదవ్, లావణ్య బీరప్ప, నవీన్ కుమార్ గౌడ్, ధనలక్ష్మి రాజకుమార్, కోఆప్షన్ సభ్యులు రవి నాయక్, మాజీ ఎంపీటీసీ శ్రీను నాయక్, టిఆర్ఎస్ నాయకులు కామేష్ రెడ్డి, భూపేష్ గౌడ్, శ్రీ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు దీప్ లాల్ చౌహన్ పూరియా నాయక్, బన్సీలాల్ నాయక్, శంకర్ నాయక్, బిచ్చు నాయక్, కిషన్ నాయక్, లక్ష్మణ నాయక్, కోటియా నాయక్, రామచంద్రనాయక్, రాజు నాయక్,హాథిరాం నాయక్, లక్ష్మణ్ నాయక్, బంజారా మహిళలు పాల్గొన్నారు.

# బొమ్మగాని ధర్మబిక్షం జయంతి వేడుకలు



**రామన్నపేట, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట పట్టణ కేంద్రంలోని గౌడసంఘం వద్ద సిపిఐ పార్టీ మాజీ యంపీ, గౌడజాతి ఆణిముత్యం, గీతపనివారల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మా, గీతపనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్ గౌడ్ లు హాజరై ధర్మబిక్షం ఫోటోకు పూలమాల వేసి మాట్లాడుతూ ధర్మబిక్షం సిపిఐ పార్టీలో పనిచేస్తూనే గౌడులు పడుతున్న భాధలు చూసి, వారికి వృత్తి పరంగా జరుగుతున్న అన్యాయాన్ని, తాటిచెట్లు ఎక్కుతున్నా కూడా గౌడన్నల బ్రతుకులు మారడం లేదని వృత్తి పన్నుకే సగం కంటె ఎక్కువ డబ్బులు కట్ట వలసి వస్తోందని గుర్తించి గీతపనివారల సంఘాన్ని ఏర్పాటు చేసి గీత పనివారలందరినీ ఏకం చేసి గీత పనివారల హక్కులు ఏమి ఉండాలో గుర్తించారు. గీత పనివారలు 16 ఏండ్ల నుండే తాటి చెట్లు ఎక్కుతూ కండరాలు, ఎముకలు పటుత్వాన్ని కోల్పోయి 40-50 ఏండ్లకే ఎటు చేతగాని వారు అవుతారని గుర్తించి 50ఏండ్లకే ఫించను ఇవ్వాలనే డిమాండును వ్యక్తం చేసి సాధించారు. అదేవిధంగా గీత పనివారలు తాటిచెట్టు ఎక్కుతూ ప్రమాదవశాత్తు వికలాంగులైనా, చనిపోయినా కూడా అతనిపై ఆధారపడ్డ భార్యాపిల్లలు ఏ ఆసరా లేకుండా ఉంటారనే ఉద్దేశ్యంతో ఎక్స్ గ్రేసియాను కూడా అప్పటి ప్రభుత్వాలతో కొట్లాడి, వివరించి సాధించారు.భవిష్యత్తులో భూముల విలువలు పెరిగి భూమి యజమానులు తాటిచెట్లు ఎక్కనిస్తరో, ఎక్కనియ్యరో అనే ఉద్దేశ్యంతో 560 జీవో ను సాధించి ప్రతీ సొసైటీకి 5ఎకరాల భూమిని తాటిచెట్ల వనం పెంపకానికి ఇవ్వాలని ఆనాడే భవిష్యత్తు అవసరాన్ని గుర్తించిన మహా మేధావి ధర్మబిక్షం తెలియజేసారు. ఆనాడు ధర్మబిక్షం నిజాయితీతో చిత్తశుద్ధితో ముందుచూపుతో ప్రజల కోసం, గీత పనివారల కోసం సాధించిన విజయాలే గానీ, ఇంతవరకు ఏ ఇతర సంఘం గానీ, గౌడ సంఘం అని చెప్పుకుంటున్న ఏ సంఘం కానీ సాధించిధేమి లేదని అన్నారు.బిక్షం స్ఫూర్తితో భవిష్యత్తులో గీత పనివారలకు, గౌడ యువకులకు కావలసిన వాటా కోసం ఉద్యమాల ద్వారా సాధించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నివాళులు అర్పించినవారిలో గీతపనివారల సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, గీత పనివారల మండల అధ్యక్షులు గంగాపురం వెంకటయ్య, వీరమళ్ళ వెంకటయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, చెరుకు శివరాజ్,పల్లె మల్లేషం, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి తదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో అగ్ని ప్రమాదం

### మార్కెట్ చైర్మన్ కుమారుడు గౌని యుగంధర్ రెడ్డి షాపు దగ్ధం

### లక్షల్లో ఆస్తి నష్టం పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**పెబ్బేరు, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** పెబ్బేరు మున్సిపాలిటీలోని షార్ట్ సర్క్యూట్ తో మార్కెట్ చైర్మన్ కుమారుడు గౌని యుగంధర్ రెడ్డి షాపు గోడౌన్ లో ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం అర్ధరాత్రి వారి ఎలక్ట్రికల్ షాపు నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో స్థానికులు వెళ్లి తెలవగా వారు గమనించి మంటలను ఆర్పేందుకు ప్రయత్నించారు. అప్పటికే షాప్, గోడౌన్ మంటల్లో పూర్తిగా కాలిపోయింది. షాపు, గోడౌన్ లో ఉన్న పీవీసీ పైప్ లు ఎలక్ట్రీషియన్ సామాన్లు మంటల్లో పూర్తిగా కాలి బూడిదయ్యాయి. మంటలను అగ్నిమాపక సిబ్బంది 3 గంటల నుంచి అదుపులోకి తెచ్చారు.మంటలకు కారణం షాట్ సర్క్యూట్ కావచ్చని అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి వుంది. ఈ సంఘటన అనంతరం ఎమ్మెల్యే మేఘారెడ్డికి స్థానిక కాంగ్రెస్ నాయకులు తెలియజేయగా మార్కెట్ చైర్మన్ కుటుంబాన్ని ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ సంఘటన ద్వారా ఎలాంటి దిగులు చెందవద్దని ప్రభుత్వం ద్వారా అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, రంగాపురం రామచంద్రారెడ్డి, లక్కాకుల సతీష్,గంధం రంజిత్ కుమార్,బీరం రాజశేఖర్ రెడ్డి,శివ సాయి, నరసింహ నాయుడు, శివకుమార్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

### కమిషనర్ ఎన్.మౌర్య



**తిరుపతి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** పరిసరాల పరిశుభ్రతతోనే అందరూ సంపూర్ణ ఆరోగ్యంగా జీవించగలమని, ప్రతి ఒక్కరు తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. మూడవ శనివారం తిరుపతిలోని గిరిపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ పాల్గొని చెత్త వేరు చేసి ఇవ్వడం, పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. చెత్త ఉత్పత్తి పెరగకుండా జాగ్రత్తలు పాటించాలని, ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని అన్నారు. మీ ఇంటి వద్దకు వచ్చే తమ సిబ్బందికి తడి, పొడి చెత్త వేర్వేరుగా ఇవ్వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగత్వం శరీరానికే గాని మనసుకు కాదు

### సిడిపిఓ పి ఆర్ ప్రదీప



**రామచంద్రాపురం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** వికలాత్వమన్నది శరీరానికే గాని,మనసుకు కాదని చంద్రగిరి సిడిపిఓ పిఆర్ ప్రదీప అన్నారు. రామచంద్రాపురం మండలంలోని కమ్మ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలో అంగన్వాడీ కార్యకర్తలందరికి పోషన్ బి పడాయిబి శిక్షణకి సిడిపిఓ ముఖ్య అతిథిగా విచ్చేశారు. మూడవరోజు శనివారం సూపర్వైజర్లుపావని శ్రీ,వి.రేవతి ,బీపీసీ సి.ఆశాలతాదేవి, మనోహర్, రాజేశ్వరి దివ్యాంగుల గురించి వివరించారు. మూడు రోజుల్లో జరిగిన శిక్షణలో నేర్చుకున్న ఆట,పాట, కథ, సృజనాత్మకత,సంసిద్ధత, సాంస్కృతిక కార్యక్రమాలు వంటి కృత్యలకు సంబంధించిన వాటిని లో కాస్ట్,నో కాస్ట్ మెటీరియల్ తో తయారుచేసి ప్రదర్శించారు.ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ప్రేమగా ప్రవర్తించాలన్నారు. దివ్యాంగులు ఎంతో తెలివికలిగిన వారని చెప్పారు.వాటికి ప్రత్యేక విధానంలో బోధించగలిగితే సులభంగా అవగాహన చేసుకోగలరని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టికాహారాన్ని అక్రమమైన పద్ధతిలో అందించాలని చెప్పారు.అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులతో కలిసిపోయి బోధన సాగించాలని.కేంద్రాల నందు కృత్యధార పద్ధతిలో బోధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్వాడి కేంద్రాల కార్యకర్తలు పాల్గొన్నారు.

## పవణ్ కళ్యాణ్ కు స్వాగతం పలికిన ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** షష్ఠి షణ్ముఖ యాత్రలో జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ శనివారం ఉదయం తిరుత్తణి కి చేరుకోగా ఆయనకు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సాదర స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరూ కలిసి సుబ్రమణ్యం స్వామి ఆలయం కు చేరుకోగా ఆలయ అధికారులు స్వాగతం పలికారు. పవన్ కళ్యాణ్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిరుత్తణి ఆలయంలో పూజలతో షష్ఠి షణ్ముఖ యాత్ర ముగిసింది. దీనితో పవన్ కళ్యాణ్ విజయవాడకి బయలుదేరి వెళ్లారు. ఈ పూజల్లో పవన్ కళ్యాణ్ తనయుడు అకిరా నందన్, టిటిడి బోర్డు మెంబర్ ఆనంద్ సాయి, ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

# వెటర్నరీ విద్యార్థుల స్టైపండ్ 25 వేలకు పెంచాలి

## గన్నవరం జడ్పీటీసి అన్నవరపు

**గన్నవరం, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** ప్రజలకు మంచి పోషకాలు అందిస్తున్నా పశువులు, మూగజీవులను రక్షించే పశు వైద్యుల శ్రమ వెల కట్టలేనిది, వారికి వెంటనే ప్రభుత్వం రూ. 25 వేలు స్టైపొండ్ మంజూరు చేయాలని శనివారం గన్నవరం మండలం, కేసరపల్లి గ్రామ పరిధిలో ఉన్న వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ, ఎన్టీఆర్ కాలేజి క్యాంపస్ లో జరుగుతున్నా ధర్నాలో గన్నవరం జడ్పీటీసీ అన్నవరపు ఎలిజబెత్ రాణి పాల్గొని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీరు ప్రధానంగా మూగ జీవాలకు వైద్యం చేయటం ప్రజల సమస్యగా భావించాలని అన్నారు. ప్రజలకు మూగజీవులుకు అనేక సంబందాలు ఉన్నాయని, ప్రతి ఇంటిలోకి పశువుల వలన పాలు, పెరుగు, నెయ్యి పొందుతున్నాము, అలాగే కోళ్లు, మేకలు, గొర్రెలు మాంసాహారాలకు మంచి పోషక ఆహారంగా ఉపయోగపడుతుంది కానీ విద్యార్థులు ఫీజులు 13 ఏళ్ల క్రితం 10వేలఉన్న ఫీజు ఇప్పుడు 45,వేల వరకు పెంచుతూ వచ్చారని అన్నారు. మెడికల్ కాలేజీ విద్యార్థులు లకు స్టిపెన్డ్ పెంచుతూ వెటర్నరీ విద్యార్థులకు 7 వేలు ఇవ్వటం దారుణమని విమర్శించారు. రాజస్థాన్లో 24 వేలు ఉత్తరప్రదేశ్లో 23,500, పశ్చిమ బెంగాల్లో 20 వేలు, కేరళలో 20 వేలు ఇస్తుంటే గత 13 ఏళ్లుగా వెటర్నరీ విద్యార్థులకు ఏడు వేలుఇవ్వటం దారుణం అన్నారు. వెటర్నరీ విద్యార్థులు చాలీ చాలని స్టిపెన్డ్ తో అనేక ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులు డైరీ ఫార్మ్, వెటర్నరీ ఫిషరీ ఫార్మ్ కు వెళ్లి అక్కడ విద్యార్థులు ప్రాక్టికల్స్ చేస్తున్నప్పుడు వారికి పడే ఇబ్బందులు ప్రభుత్వానికి తెలియట్లేదని విమర్శించారు. విద్యార్థులు గత 13 ఏళ్లుగా ఫీజులు పెరుగుతున్న స్టిపెన్డ్ పెరగటం లేదని విమర్శించారు. మెడికల్ కాలేజీ విద్యార్థులకు ఇచ్చే స్టిపెన్డ్ వెటర్నరీ విద్యార్థులకు ఎందుకు ఇవ్వటం లేదని, వారికి అన్యాయం చేయటం కాదా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మంత్రి ఇచ్చిన హామీ తుంగలో తొక్కారని విమర్శించారు. విద్యార్థులతో బేరసారాలు కాదు సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని సూచించారు. కూటమి ప్రభుత్వం మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యలపై స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని లేని పక్షంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించే వరకు వారికి మద్దతుగా ఉంటామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థలో పశువుల రంగం కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పాలు, మాంసం, గుడ్లు మరియు ఇతర జంతువుల ఉత్పత్తిని అమ్మకాల ద్వారా సుమారు కోట్లాది రూపాయలు సమకూరుస్తుందని అన్నారు. నేల మీద ఎన్నో జీవాలు మనలో కొన్ని, జనంలో కొన్ని, వ్యవసాయ రంగానికి సహాయంగా కొన్ని, ఆరోగ్యానికి ఆహారముగా కొన్ని ఇలా అనేక రకాలుగా వాటిని ఆధారంగా జీవిత గమనంలో అంతర్భాగంగా ఉన్న పశు వైద్యం అటువంటి వైద్యం చేసే వెటర్నరీ విద్యార్థులకు అన్యాయం చేయటం తగదన్నారు. సమస్యను వెంటనే సంబంధిత మంత్రి పరిష్కరించాలని కోరారు. ఈ జ%శీ%తువుల రక్షణ కోసం వెటర్నరీ డాక్టర్లు శ్రమ ఎంతో ఉంది. కానీ వీరికి ఉపకార వేతనం కేవలం ఏడు వేలు మాత్రమే ఇవ్వటం చాల అన్యాయం. ప్రజా ఆరోగ్య డాక్టర్లకు రూ.25 వేలు పైన ఇస్తున్నారు. శ్రమలోగాని వీరి పాత్ర ఏమి తక్కువ కాదు. నేడు ఇంటి అద్దెగాని, నిత్య అవసర వస్తువులు ధరలు పెరిగాయి వాటికి అనుగుణంగా వెటర్నరీ డాక్టర్లు అడుగుతున్న న్యాయమైనవి రూ.25 వేల స్టైపాండ్ ఇవ్వటం న్యాయమైనదని, విద్యార్థులు అడుగుతున్న మిగిలిన కోర్కెలను కూడా ఆమోదించి వారి ధర్నాను విరమింప చేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. వీరు గత 13 రోజుల నుండి నిరవధిక దీక్షను సిహెచ్ శ్రీనివాసరావు, ఎం.మహేష్, మహిత, చిన్ని కృష్ణ, శిశిర, అను వేశిత, కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డా.రవి తేజ, డా.సంపత్, జె.నరసింహారావు, ఎ.పునీత, కె.ధర్మతేజ తదితరులు నాయకత్వం వహించారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకూ తమ మద్దతు తెలుపుతామని అన్నారు.





# నేటి నుండి మరోసారి కులగణన సర్వే

## సర్వేలో పాల్గొనని వారికి అవకాశం



**బాలాపూర్, ఫిబ్రవరి 15,(నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో పాల్గొనని కుటుంబాలకు, ప్రభుత్వం కల్పించిన మరో అవకాశం ఫిబ్రవరి 16నుండి 28వరకు జరిగే సర్వే లో పాల్గొని తమ వివరాలు నమోదు చేయించుకోవాలని మీర్పేట్, బడంగ్ పేట్ కార్పొరేషన్ ల కమీషనర్లు ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల సమగ్ర కుటుంబ సర్వేలో ఎవరైనా గత నవంబర్ 2024 నెలలో చేపట్టిన సర్వే నందు తమ వివరములు నమోదు చేయని, పూర్తి కాని నివాసాల యజమానుల సౌకర్యార్థము రాష్ట్ర ప్రభుత్వము మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం మీర్‌పేట్, బడంగ్ పేట్ నగర పాలక సంస్థ కార్యాలయాలలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి మరియు రాజకీయ సమగ్ర కుటుంబ సర్వే లో పాల్గొని సదేవినియోగం చేయించుకోవాలని కోరారు. కుల సమగ్ర కుటుంబ సర్వే ప్రజా పాలనా సేవ కేంద్రము, రాష్ట్ర ప్రభుత్వము ఏర్పాటు చేసిన సెంట్రల్ సెంటర్ టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111, యు.ఆర్ ఎల్. యాప్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని ఆయా మున్సిపాలిటీల కమీషనర్లు తెలిపారు.

# ప్పల్ అభివృద్ధికి ఆరు కోట్ల నిధులు మంజూరు

## కృతజ్ఞతలు తెలిపిన కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, ఫిబ్రవరి 15(నిఘా న్యూస్):** ఉప్పల్ డివిజన్‌కు మరొకసారి భారీగా నిధులు మంజూరయ్యాయి. ఒకటి, రెండు కాదు ఏకంగా అభివృద్ధి పనులకు రూ.ఆరు కోట్ల 26 లక్షలు నిధులొచ్చాయి. డివిజన్‌లోని సీసీ రోడ్లు, ఇతర అభివృద్ధి పనులకు ఈ నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్ రజితా రెడ్డి డివిజన్‌లో అభివృద్ధి పనులకు కావాల్సిన నిధుల గురించి సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లడంతోనే భారీగా మంజూరయ్యాయి. ఈ సందర్భంగా కార్పొరేటర్ రజితారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహకారంతో మరొక సారి ఉప్పల్ డివిజన్‌కు భారీగా నిధులు మంజూరయ్యాయి. కార్పొరేటర్‌గా డివిజన్ ప్రజల తరుపున సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

# శ్రీకాళహస్తిలో... బోడుప్పల్ దంపతుల మృతి

## పెళ్లకూరు మండలం

## దొడ్లవారి మిట్ట వద్ద రోడ్డు ప్రమాదం






**బోడుప్పల్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** బోడుప్పల్ ఆంజనేయ నగర్ కు చెందిన మాధవ్ దంపతుల వాహనం శనివారం మధ్యాహ్నం నాయుడుపేట - పూతలపట్టు జాతీయ రహదారి మధ్య దొడ్లవారిమిట్ట వద్ద ఆగి ఉన్న లారీని ఢీ కొట్టిన కారు. ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులైన భార్య, భర్తలిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. తిరుమల దర్శనం అనంతరం హైదారాబాద్‌కు వెళు తుండగా ప్రమాదం జరిగినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు మృతదేహాలను నాయుడుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# విద్యుత్ అధికారుల మిరాకిల్

- అనుమతులు లేని మిరాకి ఆసుపత్రి కమాన్ కు విద్యుత్ మీటర్
- విద్యుత్ మీటర్ ను ఎవరు పెట్టారో తెలియదన్న ఎఇ
- ఇష్టారాజ్యంగా విద్యుత్ మీటర్ల పంపిణీ
- కబ్జాదారులకు కోట్లు కురిపిస్తున్న లంచావతారాలు
- ప్రభుత్వ స్థలాలు స్మశానం వాటికల కబ్జాలకు నిరభ్యంతరంగా విద్యుత్ మీటర్లు
- ఇంత జరిగినా మీరాకిల్ హాస్పిటల్ కమాన్ పై చర్యలు శూన్యం
- అదే కమాన్ కు అక్రమంగా విద్యుత్ మీటర్..
- విద్యుత్ అధికారులను మీడియా ప్రశ్నించడంతో విద్యుత్ మీటర్ మాయం..
- నోటీసులతో కాలయాపన







**మేడిపల్లి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో మీరాకిల్ హాస్పిటల్ అనుమతులు లేని కమానుకు విద్యుత్ అధికారులు విద్యుత్ మీటర్ ను అమర్చారు. మిరాకిల్ హాస్పిటల్ వారు అనేక అక్రమాలకు పాల్పడుతున్న అధికారులు మాత్రం ఎలాంటి చర్యలు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ప్రజలలో అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. మీరాకిల్ హాస్పిటల్ కు సంబంధించిన కమాన్ నిర్మాణానికి ఏవిధమైన అనుమతులు లేవని కమిషనర్ త్రిలేశ్వరరావు తెలిపినట్లుగా వార్తాపత్రికలలో ప్రచురించడం జరిగినది. అయినను విద్యుత్ అధికారులు మీటర్‌ను అమర్చారు. విద్యుత్ అధికారుల దృష్టికి మీడియా తీసుకువెళ్లడంతో మీటర్‌ను తొలగించారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్న మీరాకిల్ ఆసుపత్రి యాజమాన్యంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. వెంటనే హాస్పిటల్ యాజమాన్యంపై అలాగే విద్యుత్ మీటర్ మాయంపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై, చర్యలు తీసుకోవాలని, కమాన్ ను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

### యాజమాన్యం స్పందన బట్టి చర్యలు

**పీర్జాదిగూడ మున్సిపల్ కమిషనర్ త్రిలేశ్వర్ రావు**

ఇప్పటికి రెండు నోటీసులు ఇచ్చామని, రెండవ నోటీసు ఈ మధ్యనే ఇచ్చామని, ఇంకా వ్యవది ఉన్నదని అన్నారు. యాజమాన్యం స్పందన బట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.

### విద్యుత్ ఏఈ సత్యనారాయణ వివరణ

తను నెల రోజుల నుండి సెలవులో ఉన్నానని, మీరాకిల్ ఆసుపత్రికి విద్యుత్ మీటర్ ఎవరు అమర్చారో తెలియదని, సిబ్బందిని కనక్షన్ తొలగించమని తెలియజేసానని తెలిపారు. విచారణ జరిపి అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని అన్నారు.

# ఆధునిక యుగంలో ఆటవిక చర్యలు

- దళిత యువకుడి చేతులు నరికిన దుండగులను కఠినంగా శిక్షించాలి
- జాతీయ ఎస్సీ కమీషన్ వెంటనే బాధిత కుటుంబాన్ని సందర్శించాలి
- డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్




**హనుమకొండ, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధురైకి చెందిన దళిత విద్యార్థి అయ్య స్వామి చేతులు నరికిన దుండగులకు కఠినమైన శిక్షలు వేయాలని ఆధునిక యగంలో అటవిక చర్యల, సభ్య సమాజం సిగ్గుతో తల దించుకోవాలని, జాతీయ ఎస్సీ కమీషన్ వెంటనే బాధిత కుటుంబాన్ని సందర్శించి కుటుంబానికి అండగా ఉండాలని,చట్టాన్ని చుట్టంలాగ మార్చుకుంటున్న మనువాధ మానవ మృగాలను, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి చట్టానికి పదునుపెట్టి కఠిన తరంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,గోర్ సభ జాతీయ నాయకులు జైసింగ్ రాథోడ్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ డిబిఎఫ్ ఆద్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్,గోర్ సభ జాతీయ నాయకులు జైసింగ్ రాథోడ్, ఎల్‌ఎచ్ పిఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆజ్మీర వెంకట్ మాట్లాడుతూ తమిళనాడులోని మానమధురై డిగ్రీ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి అయ్యస్వామి తన బుల్లెట్ బండిని నడపడాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థులైన వినోద్, ఆది ఈశ్వరం, వల్ల రాస్ లు స్వామిపై దాష్టికానికి పాల్పడి చేతులు నరికి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దేశంలో రాజ్యాంగం అమలు అవుతున్నప్పటికీ తోటి కులాల పట్ల విద్వేషాన్ని పెంచుకోవడం తగదన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటనపై దళిత బహుజన ఫ్రంట్ జాతీయ,రాష్ట్ర కమీటీ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని వివరించారు. జాతీయ ఎస్సీ కమీషన్ వెంటనే బాధిత కుటుంబాన్ని సందర్శించాలన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిందితులకు కఠిన శిక్షలు పడేలా చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం దళితులపైన రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం వాటిని అరికట్టడంలో విఫలమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర నాయకురాలు బొర్ర సంపూర్ణ, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొమ్ముల కరుణాకర్,గోర్ సభ రాష్ట్ర నాయకులు ఉదయ్ సింగ్, రాజు,వెంకటరత్నం, నాయకులు నరేష్, కృష్ణ, కిరణ్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్



**తిరుపతి, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** 2025వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్ ఘనంగా నిర్వహించారు. వివిధ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికీ పట్టాలు పంపిణీ చేశారు. తిరుపతి కౌటిల్య ఇన్స్టిట్యూషన్ లో ఫెన్సింగ్ గేమ్ జాతీయస్థాయి పోటీలలో 7వ సారి ప్రతిభ కనబరిచి స్పోర్ట్స్ కోటాలో మెడికల్ సీటు సాధించి అపోలో మెడికల్ కాలేజీలో రెండో సంవత్సరం చదువుతున్న కలకట నితిన్‌ను ఈ అత్యున్నత పురస్కారం అందుకున్నారు. ప్రాంతీయ, రాష్ట్ర, జాతీయ స్థాయి ఫెన్సింగ్ పోటీలలో పలు అవార్డులు సాధించడం జరిగింది. తిరుపతిలో నిర్వహించిన వరల్డ్ అచ్చివర్స్ కన్వకేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన తుడా సెక్రటరీ డా. జి. వెంకట నారాయణ మాట్లాడుతూ యువత ప్రపంచ విజేతలుగా నిలవాలని ఆకాక్షించారు. ప్రతిభ కలిగిన యువతను ప్రోత్సహించే 'వే ఫౌండేషన్' సంస్థ ఎపుడు ముందు ఉంటుందన్నారు. విశిష్ట అతిధిగా హాజరైన బ్యాంక్ అఫ్ బరోడా చీఫ్ మేనేజర్ మాట్లాడుతూ పట్టుదల, కార్యశుద్ధి ఉంటే ప్రపంచ విజేతలు కాగలని చెప్పారు. అకాడమీ తరపున 10మందికి వరల్డ్ అచీవర్స్ కాన్వకేషన్ ను అందించారు. కలకట నితిన్ కృష్ణ ఫెన్సింగ్ క్రీడలో పట్టాను అతిథులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ మధుసూదన్, డా విజయ కుమార్, డా.శ్రీరాములు, వే ఫౌండేషన్ వ్యవస్థాపకులు పైడి అంకయ్య, బాషా పాల్గొన్నారు.

# పంట కాలువల నిర్వహణ ప్రైవేటుకు అప్పగించడం తగదు

## ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి, శీలం నారాయణరావు




**కూచిపూడి, ఫిబ్రవరి 15( నిఘా న్యూస్):** రాష్ట్రంలో ఇరిగేషన్ కాలువల నిర్వహణ బాధ్యతలు ప్రైవేటు వారు అయిన క్లీన్ వెల్ట్ పీట్ మర్వెక్ గో డీలర్ ( కెపిఎంజి) ఇంటర్నేషనల్ లిమిటెడ్ కు అప్పగించడానికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అధ్యయనం చేయటం జరుగుతుంది. భవిష్యత్తులో ఒక ఎకరానికి పంట కాలువ ద్వారా నీరు రైతు వాడుకుంటే ప్రైవేట్ కంపెనీ వారికి దాదాపు 1946 రూపాయలు చెల్లించాల్సి వస్తుందని అధ్యయనంలో తేలింది. నీటి వినియోగ లెక్కలు తీసేందుకు కాలువల గేట్ల వద్దే వాటర్ గేజ్ లు, నీటి మీటర్లు ఏర్పాటు చేయాలని, తొలి దశలో వసూలు బాధ్యతలు ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించకుండా లస్కర్ల ద్వారా వసూలు చేయించాలని అధికారులు ప్రతిపాదించినట్లు తెలిసింది. కావున రాష్ట్రంలోని జిల్లా, మండల స్థాయిలో రైతాంగం పెద్ద ఎత్తున రైతు వ్యతిరేక విధానాల పై రాష్ట్ర ప్రభుత్వం పెట్టే నీటి మీటర్ల ఏర్పాట్లను వ్యతిరేకించాలని. కాలువల నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరుతూ పెద్ద ఎత్తున నిరసనలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం కృష్ణాజిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు విజ్ఞప్తి చేశారు.

# జెడ్పిటిసి, ఎంపీటీసీ ఓటర్ల తుది జాబిత విడుదల



**తూప్రాన్, ఫిబ్రవరి 15 (నిఘా న్యూస్):** తూప్రాన్ ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో శేషాద్రి ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో తూప్రాన్ మండల పరిధిలోని జెడ్పిటిసి, ఎంపీటీసీ ఓటర్ తుది జాబితా విడుదల చేశామని ఎంపీడీవో శేషాద్రి పేర్కొన్నారు. ఇందులో మండలంలోని మొత్తం పురుషులకు గాను 7 వేల 2 వందల 88, స్త్రీలకు గాను 7,591 తుది ఓటర్ జాబితాను ఎంపీడీవో కార్యాలయంలో పొందు పరచడం జరిగిందని తూప్రాన్ ఎంపీడీవో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రకటించారు.

# డి8 ఉప కాలువ మరమ్మత్తు పనులు ప్రారంభం




**గన్నేరువరం, ఫిబ్రవరి 15(నిఘా న్యూస్):** మండలంలోని మైలారం గ్రామానికి సాగునీరు అందించే డి 8 ఉప కాలువ మరమత్తు పనులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు మాజీ సర్పంచ్ దొడ్డు రేణుక శనివారం ప్రారంభించారు. కాలువ లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలగించి, కాల్వ ఎత్తు పల్లాలను సరి చేశారు. సాగునీరు అందక పంటలు ఎండుతున్నాయని రైతులు సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని పోగా ఆయన తక్షణమే స్పందించి పనులు చేపట్టాలని మాజీ సర్పంచి దొడ్డు రేణుక మల్లేశం కు సూచించడంతో పనులు వేగంగా సాగుతున్నాయి. కాలువ మరమ్మత్తు పనులు చేపట్టడానికి సహకరించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, మాజీ సర్పంచ్ దొడ్డు రేణుక మల్లేశం లకు గ్రామ రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్దోళ్ళు చేస్తే దర్జా.. పేదోడు చేస్తే కబ్జా

- ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం అని తేల్చిన మున్సిపల్ కమిషనర్
- నోటీసులిచ్చి నోట్లు కొల్ల కొడుతున్నారని అనుమానం
- పెసా చట్టాన్ని నిలువునా చెర బడుతున్న యాజమాన్యం
- కోట్ల విలువచేసే మూడు ఎకరాల ప్రభుత్వ స్థలం యధేచ్ఛగా కబ్జా
- కన్నెత్తి చూసేందుకు భయపడుతున్న జిల్లా యంత్రాంగం






**ఇల్లందు, ఫిబ్రవరి 15(నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణ 15వ వార్డులోని ఓ ప్రైవేట్ విద్యాసంస్థ యాజమాన్యం మున్సిపల్ అనుమతులు లేకుండా నిర్మిస్తున్న నిర్మాణంపై మున్సిపల్ కమిషనర్ చర్యలు తీసుకోక పోవడంపై ఆదివాసి సంఘాలు అసహనం వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ విద్యా సంస్థ నిర్మిస్తున్న నిర్మాణానికి ఏ విధమైన అనుమతులు పొందలేదని స్వయంగా మున్సిపల్ కార్యాలయం వారు తేల్చేస్తూ 2018 నుండి 2025 వరకు ఎలాంటి అనుమతులు లేవని మున్సిపల్ వారు ఇచ్చిన పత్రలు అక్రమ నిర్మాణం అని తేటతెల్లం చేస్తున్నాయి. సంబంధిత మున్సిపల్ అధికారులు విద్యాసంస్థ నిర్మాణం పై నేటికీ చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తున్న తీరుపై ప్రశ్నిస్తున్న సంఘాలు. ఇల్లందులో మున్సిపల్, రెవిన్యూ శాఖలు దొందు దొందుగానే ప్రైవేటు విద్యా సంస్థకి తాన అంటే తందాన అనేలా తయారయ్యాయి అంటూ ఆరోపించారు. ఉన్నతమైన హోదాలో ఉంటూ నలుగురికి చెప్పాల్సిన ప్రభుత్వ అధికారులు. ప్రభుత్వ నిబంధనలను బెఖాతార్ చేస్తూ, ఆదివాసి గిరిజన చట్టలకు వ్యతిరేకంగా షెడ్యూల్ ప్రాంతాలలో 1/59,1/70, పెసా చట్టాలు అమల్లో ఉన్నప్పటికీ ప్రైవేట్ విద్యాసంస్థ వారు వాటిని తుంగలో తొక్కేస్తూ కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కళ్ళ ముందే కబ్జాలు చేస్తుంటే.కళ్ళుండి చూడలేని అధికారులంటూ ఆగ్రహిస్తున్న ఆదివాసి సంఘాలు.పెద్దోళ్ళు చేస్తే దర్జా పేదోడు చేస్తే కబ్జా పెద్దోళ్ళకు ఓ న్యాయం పేదోనికి ఓ న్యాయం. తప్పును తప్పు అని చెప్పలేని నేటి వ్యవస్థలోని అధికారుల తీరు ప్రవేట్ విద్యాసంస్థకు భజనగా మారిందన్నారు. అక్రమార్కులకు కొమ్ము కాస్తూ.. అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న అధికారుల తీరు మారాలంటున్నారు. ప్రభుత్వ అధికారులు ప్రజలలో పలచన పడుతూ చులకన భావంతో చూపబడుతున్నారంటూ పేర్కొన్నారు. ఎల్ టి ఆర్ (ల్యాండ్ ట్రాన్స్ఫర్ రెగ్యులేషన్) భూ బదలాయింపు నిషేధ చట్టం 1959,1963 ఆదివాసి గిరిజన ప్రాంతాలలో ఆదివాసి గిరిజనులు మాత్రమే భూములు పొందే హక్కు కలిగి ఉంటారని, గిరిజనేతరులు ఏ విధంగానూ భూములు పొందటానికి అర్హులు కాదని ఆదివాసి చట్టాలు చెబుతున్న. కొందరు అడ్డదారిలో అధికారులను మంచి చేసుకుని భూ కబ్జాలకు పాల్పడుతున్నారనే వాదనలు అనేకం ఉన్నాయన్నారు. రాబోవు రోజుల్లో ఇలాంటివి జరగకుండాఎల్ టి ఆర్ కేసులు వెయ్యబోతున్నట్లు తెలిపిన ఆదివాసి సంఘాలు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com